




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 20 జనవరి 2024 | హైదరాబాద్








సంపుటి 17 | సంచిక 86

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ దశమి రా.10.07, కృత్తిక తె.5.39 వ్యర్థం రా.5.55 నుండి 7.29 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.07 వరకు

# పోరాటానికి రూపమే అంబేద్కర్



## చంద్రబాబుకు దళితులంటే నచ్చదు : జగన్

పోరాటానికి రూపమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీర్తించారు. పెత్తందారుల పత్రికలు చరిత్రను కూడా వక్రీకరిస్తున్నాయని, ఎల్లో మీడియాను చూస్తే పాత్రికేయం ఏ స్థాయికి దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో మాట్లాడుతూ పేదవాడి పిల్లలు ఎప్పటికీ పనివాళ్లుగా ఉండిపోవాలా? అంటూ ప్రశ్నించారు. పేదలు చదివే ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకోకపోవడం అంటరానితనమే. పేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుకోవడం కూడా అంటరానితనమే.

2లో

- పెత్తందారులకు దళితులంటే చులకన
- రాష్ట్రాన్ని దోచుకోవడమే పెత్తందారుల లక్ష్యం
- బీసీ, ఎస్సీ, ఎస్టీలపై చంద్రబాబుకు ఏ కోశానా ప్రేమలేదు
- అంబేద్కర్ భావజాలం పెత్తందారులకు నచ్చదు
- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- విజయవాడలో 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం జగన్
- విజయవాడ స్వరాజ్య మైదానంలో భారీ అంబేద్కర్ విగ్రహం
- విగ్రహాన్ని జాతికి అంకితం చేసిన ఏపీ సీఎం జగన్

## సీఎం రేవంత్ దావోస్ పర్యటన విజయవంతం

- రికార్డు స్థాయిలో రూ.40,232 కోట్ల ఒప్పందాలు
- గత ఏడాది కంటే రెట్టింపు పెట్టుబడులు


దావోస్ పర్యటన విజయవంతంగా ముగింసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ డి శ్రీధర్ బాబు, అధికారులతో కూడిన బృందానికి నాయకత్వం వహించారు, దావోస్‌లో మూడు రోజుల పర్యటనను ఉపయోగించుకున్నారు.



3లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

- స్టాక్ మార్కెట్లలో వెల్లువెత్తిన కొనుగోళ్లు
- 496 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 160 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ




5లో

## ఒక్క ఛాన్స్ అంటే నమ్మి మోసపోయాం

- జగన్ వెయ్యి తప్పులు చేశారు.. ఇంకా భరిస్తారా?
- ఓటు అనే ఆయుధాన్ని ప్రజలు ఉపయోగించాలి
- దొంగ ఓట్ల అక్రమాలకు మూల్యం చెల్లించక తప్పదు
- టీడీఆర్ బాండ్ల అవినీతిని వెలికితీస్తాం
- జగనన్న బాణం రివర్స్ అయింది
- తిరుపతి జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన 'రా కదలిరా' సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

రాష్ట్రంలో ఏ వర్గమూ సంతోషంగా లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని, 82 రోజుల్లో పతనం తప్పదన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన రా.. కదలిరా.. సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. జగన్‌ను గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రా.. కదలి రా.. అని పిలుపిస్తే వెంకటగిరి గర్జించింది. జగన్ రాజకీయ వ్యాపారి. మనందరినీ పెట్టుబడిగా పెట్టి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు. వైసీపీలో ఉంటూ జగన్ పాలన బాగోలేదని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ప్రజాహితం కోసం మాట్లాడితే ఆయన్ను దూరం పెట్టేశారు. సీనియర్లను కూడా లెక్కచేయని అహంకారం జగన్‌ది. ఈ సీఎం వెయ్యి తప్పులు చేశారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఆవాస్ యోజన-అర్బన్ పథకం ఆరంభం

- ఆ రోజుల్లో నాకు ఇలాంటి ఇల్లు ఉండి ఉంటే
- షోలాపూర్ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కన్నీటిపర్యంతం



2లో

ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం మహారాష్ట్ర లో పర్యటించారు. షోలాపూర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ పథకం కింద పేద ప్రజలకు ఇళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సొసైటీని నేడు ప్రారంభించాం.

## ఎస్సీ వర్గీకరణపై కేంద్ర కమిటీ ఏర్పాటు



2లో

- ఎస్సీ వర్గీకరణ కోసం దశాబ్దాలుగా డిమాండ్లు
- 30 ఏళ్లుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్
- కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వంలో తాజాగా కమిటీ
- ఈ నెల 22న సమావేశం కానున్న ఐదుగురు సభ్యుల కమిటీ

## అంతా ఇంతే!




ఇకపై షేరింగ్ ఆటోల్లాగా షేరింగ్ విమానాలు వస్తాయేమో సార్

## జమిలి ఎన్నికలకు కాంగ్రెస్ నో

### కమిటీని రద్దు చేయాలని ఖర్గే లేఖ



2లో

లోక్‌సభకు, వివిధ రాష్ట్రాల శాసన సభలకు, దేశవ్యాప్తంగా స్థానిక సంస్థలన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ మరోసారి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన కమిటీ సెక్రటరీ నితేన్ చంద్రకు శుక్రవారం లేఖ రాశారు.

## సుప్రీంలో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ



6లో

- రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంపై స్టే
- రామానాయుడు స్టూడియోకు 35 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం
- లే అవుట్‌గా మార్చి అమ్ముకునేందుకు అనుమతించిన వైసీపీ ప్రభుత్వం
- సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

## మణిపూర్‌లో మళ్లీ హింస



6లో

- కాల్పుల్లో ఐదుగురు మృతి
- మహిళల నిరసన ర్యాలీ
- పరిస్థితిని అదుపు చేసేందుకు భద్రతా దళాలు ప్రయత్నం

## దూకుడు పెంచిన కిమ్

- సముద్ర గర్భ డ్రోన్‌తో అణ్వాయుధ వ్యవస్థ పరీక్ష
- కొరియా ద్వీపకల్పంలో మరోసారి ఉద్రిక్త వాతావరణం
- అణ్వాయుధ డ్రోన్ దాడి



6లో

# రష్యా, చైనా నౌకలపై దాడులు చేయం



న్యూఢిల్లీ.. ఎర్ర సముద్రం లో ఉద్రిక్తతల వేళ హౌతీ రెబల్స్ కీలక ప్రకటన చేశారు. చైనా, రష్యాకు చెందిన వాణిజ్య నౌకలపై దాడులు చేయబోమని, అవి సురక్షితంగా ప్రయాణించేందుకు సహకరిస్తామని వెల్లడించారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ కొద్ది రోజులుగా ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వీటికి ప్రతిగా అమెరికా, బ్రిటన్ దళాలు యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై విరుచుకుపడ్డాయి. రష్యా, చైనా సహా ఇజ్రాయెల్‌తో సంబంధం లేని వాణిజ్య నౌకలపై దాడులు చేయం. ఎర్ర సముద్రంలో వారి నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చు. మా ఆదేశాలను నిర్లక్ష్యం చేసిన వారినే టార్గెట్ చేస్తాం. సాధారణ నౌకలను దెబ్బతీయాలన్నది మా ఉద్దేశం కాదు. గాజాలో మారణహోమాన్ని ఆపేందుకు ఆర్థికంగా ఇజ్రాయెల్‌ను కుంగదీయడమే మా అంతిమ లక్ష్యం అని హౌతీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అల్-బుఖైతీ వెల్లడించారు. గతేడాది నవంబరులో ఇజ్రాయెల్ వ్యాపారవేత్తకు చెందిన రవాణా నౌక గెలాక్సీ లీడర్‌ను హైజాక్ చేయడాన్ని ఆయన సమర్థించుకున్నారు. ప్రస్తుతం బందీలు సురక్షితంగానే ఉన్నట్లు వెల్లడించారు. గురువారం హౌతీ స్థావరాలే లక్ష్యంగా అమెరికా వరుసగా ఐదోసారి దాడులు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ హౌతీలు మారకపోతే ప్రతీకార దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ఒక్క ఛాన్స్ అంటే నమ్మి మోసపోయాం

**● జగన్ వెయ్యి తప్పులు చేశారు.. ఇంకా భరిస్తారా? ● ఓటు అనే ఆయుధాన్ని ప్రజలు ఉపయోగించాలి ● దొంగ ఓట్ల అక్రమాలకు మూల్యం చెల్లించక తప్పదు ● టీడీఆర్ బాండ్ల అవినీతిని వెలికితీస్తాం ● జగనన్న బాణం రివర్స్ అయింది ● తిరుపతి జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన 'రా కదలిరా' సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**



వెంకటగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఏ వర్గమూ సంతోషంగా లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని, 82 రోజుల్లో పతనం తప్పదన్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన రా.. కదలిరా.. సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. జగన్‌ను గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రా.. కదలి రా.. అని పిలుపిస్తే వెంకటగిరి గర్జించింది. జగన్ రాజకీయ వ్యాపారి. మనందరినీ పెట్టుబడిగా పెట్టి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు. వైసీపీలో ఉంటూ జగన్ పాలన బాగోలేదని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ప్రజాహితం కోసం మాట్లాడితే ఆయన్ను దూరం పెట్టేశారు. సీనియర్లను కూడా లెక్కచేయని అహంకారం జగన్‌ది. ఈ సీఎం వెయ్యి తప్పులు చేశారు..ఇంకా భరిస్తారా? జీతం కోసం అడిగితే ఉద్యోగులు జైలుకు వెళ్లే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక వెంకటగిరి తలరాత మారిందా? 25 ఏళ్ల క్రితం యువతకు ఐటీ అనే ఆయుధమిచ్చా. అదే ఇప్పుడు వజ్రాయుధమైంది. టీడీపీ హయాంలో తిరుపతిని మొబైల్ హబ్‌గా తీర్చిదిద్దాం. ఓటు అనే ఆయుధాన్ని ప్రజలు ఉపయోగించాలని చంద్రబాబు కోరారు.

**దొంగ ఓట్ల అక్రమాలకు మూల్యం చెల్లించక తప్పదు :** తిరుపతి జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన 'రా కదలిరా' సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శిశుపాలుడు 100 తప్పులు చేస్తే జగన్ 1000 తప్పులు చేశాడని మండిపడ్డారు. జగన్ విశ్వసనీయత పెద్ద ఫార్స్ అని విమర్శించారు. హోదా తెచ్చాడా, సీపీఎస్ రద్దు చేశాడా, మద్యపాన నిషేధం చేశాడా..ఏం చేశాడని విశ్వసనీయత గురించి చెప్పుకుంటున్నాడు? అని నిలదీశారు. ఎర్రచందనం స్మగ్లర్ లకు అసెంబ్లీ టిక్కెట్లా? ప్రజలు ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు. దొంగ ఓట్ల అక్రమాలకు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

**నేడు అన్నీ పోయాయి :** చెన్నైతో తిరుపతి, నెల్లూరుని లింక్ చేసి హబ్ గా చేయాలనుకున్నాం. వీటిని కనెక్ట్ చేస్తూ రోడ్లని వేశాం. తిరుపతిని ఎలక్ట్రానిక్ హబ్ గా చేశాం. సెల్ కాన్, కార్బన్, డెక్కన్ వంటి అనేక కంపెనీలు తిరుపతికి తెచ్చాం. అక్కడ కంపెనీల్లో పని చేయించుకునేందుకు వెంకటగిరి నుంచి యువతను బస్సుల్లో తీసుకువెళ్లుతున్నారు. హీరో మోటార్స్, అపోలో టైర్లు, రిపబ్లిక్ ఫోర్స్ తో శ్రీ సిటీలో పెట్టి యువతకు ఉద్యోగాలు ఇచ్చాం. దేశంలోనే మంచి సంస్థలను తీసుకువచ్చాం. కాని నేడు అన్నీ పోయాయన్నారు.

**టీడీఆర్ బాండ్ల అవినీతిని వెలికితీస్తాం :** తిరుమల భక్తుల కోసం రూ.630 కోట్లతో గరుడ వారధి తీసుకువస్తే జగన్ గంజాయి తెచ్చారు. మనం ఒక టెంపుల్ సిటీగా ప్రమోట్ చేస్తే జగన్ దొంగ ఓట్ల సంస్కృతి తెచ్చారు. నాడు రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తే జగన్ 24 శాతం నిరుద్యోగం పెంచారు. జాబ్ క్యాలెండర్ వచ్చిందా? మనం దక్షిణ కొరియా ప్రభుత్వంతో మాట్లాడి కియా లాంటి కారు పరిశ్రమను తీసుకువస్తే జగన్ మాత్రం అమర్ రాజాను తరిమేశారు. టీడీఆర్ బాండ్స్ లో రూ.25 వేల కోట్ల అక్రమాలు జరిగాయి. టీడీపీ అధికారంలోకి వస్తే ఎంక్వైరీ వేసి తప్పు చేసిన వాళ్లందరిని శిక్షిస్తామన్నారు.

**రెడ్ శాండల్ స్మగ్లర్లకు రెడ్ కార్పెట్టా ? :** ఎర్రచందనం వైసీపీ నాయకులకు ఆర్థిక వనరుగా మారింది. ఎర్రచందనం స్మగ్లర్లకు రెడ్ కార్పెట్ వేస్తున్నారు. రూ.7,500 కోట్లు దోపిడీ చేశారు. నాడు మేం ఎర్రచందనాన్ని ఉక్కుపాదంతో అణచివేశాం. నేడు సాక్షాత్తు స్మగ్లర్ కే చిత్తూరు ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారు. ఆయనకు అపచారం చేస్తే ఆ దేవుడు మిమ్మల్ని వదలిపెట్టరు. కొండపై అన్నదానం బాగుందా? ఎన్టీఆర్ అన్నదానాన్ని ప్రారంభించారు.

**దొంగ ఓట్లకు పాల్పడిన అధికారులకు శిక్షలు తప్పవు :** ఏ పాలకుడైనా అభివృ‌ద్ధి చూసి ఓట్లు అడుగుతారు. కాని ఈ దుర్మార్గుడు మాత్రం ఓట్ల విధ్వంసం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో లక్షా 15వేల దొంగ ఓట్లు చేర్చారు. దానికి జగన్ వత్తాసు పలుకుతున్నారు. దొంగ ఓట్లకు పాల్పడుతున్న అధికారులకు శిక్షలు పడుతున్నాయి. కోర్టులో కేసును వెనక్కి తీసుకోమని ఇప్పుడు పనబాక లక్ష్మి ఇంటికి అధికారులు క్యూలు కడుతున్నారు. కేసు వెనక్కి తీసుకునే పరిస్థితి లేదు. మిమ్మల్ని బోన్ ఎక్కించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. దొంగ ఓట్లతో మనుషులు బ్రతికి ఉండగానే చంపేస్తున్నారు. ఇటువంటి దుర్మార్గులకు శిక్షలు తప్పవన్నారు.

**ఒక్క ఛాన్స్ అంటే నమ్మి మోసపోయాం :** జగనన్న బాణం రివర్స్ అయింది. కారణమేంటి ? ఇదేనా విశ్వసనీయత? జగన్ రెడ్డి విశ్వసనీయత ఎలాంటిదంటే 29 మంది దళిత ఎమ్మెల్యేలను మార్చాడు. మోసం చేసి ఓట్లు వేయించుకుని మరోసారి రాజకీయ కుట్రకు తెరలేపాడు. మోసం చేసి ఓట్లు వేయించుకోవాలని అనుకుంటున్నాడు. కనకపు సింహాసనమున శునకమును కూర్చుండబెట్టినా.. దాని వెనుకటి గుణములు మరచిపోదు. ఫ్యాక్షనిస్టు, నేరస్తుడు, మానసిక రోగి అని తెలిసినా.. నెత్తిన చెయ్యి పెట్టి ఒక్క ఛాన్స్ అనగానే ఐస్ అయిపోయి ఓట్లేశాం. చివరికి అందరం నష్టపోయాం.

క్లబ్బు డ్యాన్సర్లు కూడా మహిళా సంక్షేమం గురించి మాట్లాడడమా : వెంకటగిరికి వచ్చిన కొత్త బిచ్చగాడు. పెన్నా నదిలో ఇసుక వదలడు. తెల్ల రాయి వదలడు. మొలకలకొండలో కొండలు తవ్వేశాడు. భూములు కబ్జాలు చేస్తున్నాడు. ఇసుక, మద్యం, గంజాయి, క్రికెట్ బెట్టింగుల్లో కలివేటి సిద్ధహస్తుడు.

# త్రాగునీటి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి



తిరుపతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : హెల్తీ విలేజ్లో ప్రధాన అంశాలుగా త్రాగునీరు పరిశుభ్రతపై పంచాయతీరాజ్ వ్యవస్థ, సర్పంచ్ లు దృ‌ష్టి పెట్టాలని గతంలో పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన అనుభవంతో చెబుతున్నానని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే.ఎస్. జవహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరుగుతున్న హెల్తీ విలేజ్ జాతీయ వర్క్ షాప్ 2 వ రోజు అంశం రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ గ్రామీణ సేవల అంశాలపై నిర్వహణతో ప్రారంభం కాగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొనగా వివిధ శాఖల కమిషనర్లు ఉన్నతాధికారులు వారికి సంబంధించిన శాఖలలో అమలు చేస్తున్న అంశాలను సభను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామాలలో త్రాగునీరు, పరిశుభ్రత ప్రధాన అంశాలని వాటిని మనం అధిగమించాలని అన్నారు. త్రాగు నీటి విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని అన్నారు. గ్రామపంచాయతీలు వీటిని సద్వినియోగం చేసుకొని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టినప్పుడే పరి శుభ్ర త్రాగునీరు విజయవంతంగా అమలు చేయగలుగుతామని అన్నారు. గ్రామాలలో పరిశుభ్రత ఇప్పటికే ప్రతి ఇంటికి స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకొని ఓడిఎఫ్ + లో కి వెళ్లేమని అన్నారు. గ్రామ పంచాయతీలలో మురికి కాలువల నిర్మాణం వల్ల నిర్వహణ పంచాయితీలకు భారంగా మారుతుందని, సర్పంచులు దృ‌ష్టి పెట్టి భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ ద్వారా నిర్మాణం చేపడితే సమస్యలు తలెత్తవన్నారు. మరుగుదొడ్లకు సంబంధించి ఆయా గృహాలలో సోక్ పిట్స్ ఏర్పాటు చేసి ఆనీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకొని గ్రే వాటర్ అంటే బాత్రూం నీళ్లు మాత్రమే అనుసంధానం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్లో అద్భుతమైన సచివాలయ వ్యవస్థ ఏర్పాటు జరిగిందని, 2వేల మంది జనాభాకు ఒక సచివాలయం అందుబాటులోకి తెచ్చామన్నారు. సంక్షేమ పథకాలు సచివాలయ స్థాయిలో అందించే విధంగా చేపట్టామని అన్నారు

# దేశ అభివృద్ధికి ఇంజనీర్లు ఎంతో అవసరం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ లలో ఇంజనీరింగ్, డిగ్రీ, పి జి కోర్సులలో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత శుక్రవారం విడుదల చేశారు. విజయవాడ మ్యూజియం రోడ్డులోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కే ఎల్ ప్రవేశ పరీక్షా ఫలితాలను ఆన్ లైన్ ద్వారా విడుదల చేసిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ అభివృ‌ద్ధికి, సమాజ పురోగతికి ఎంతో అవసరమని అన్నారు. ప్రవేశ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షలు నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఉన్నత విద్య చదువుకోవాలనుకునే మెరిట్ విద్యార్థులను మరింతగా ప్రోత్సహించాలని మంత్రి కోరారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించి ఇంజనీరింగ్ విద్యలో ప్రవేశం కల్పించేందుకు కెఎల్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో మూడు దశలుగా పరీక్షలను నిర్వహిస్తుందన్నారు.

# ఆవాస్ యోజన-అర్బన్ పథకం ఆరంభం



షోలాపూర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం మహారాష్ట్ర లో పర్యటించారు. షోలాపూర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ పథకం కింద పేద ప్రజలకు ఇళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు

**● ఆ రోజుల్లో నాకు ఇలాంటి ఇల్లు ఉండి ఉంటే ● షోలాపూర్ సభలో ప్రధాన మంత్రి మోడీ కన్నీటిపర్యంతం**


చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సొసైటీని నేడు ప్రారంభించాం. దీనిపై 2014లో నేను హామీ ఇచ్చా. ఆ వాగ్దానం నెరవేరడం, దాన్ని చూడటానికి రావడం.. ఇవన్నీ పరిపూర్ణ క్షణాలు. ఈ ఇళ్లను చూడగానే బాల్యం గుర్తొచ్చింది. చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం వస్తే ఎలా ఉండేదో అని ఆలోచించా అంటూ గద్గద స్వరంతో మాట్లాడారు. కన్నీళ్లను దిగమింగుకుని తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం గురించి ఆయన ప్రస్తావించారు. ఆ మహోన్నత ఘట్టాన్ని పురస్కరించుకుని 22వ తేదీన ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో రామజ్యోతి వెలిగించాలని మరోసారి పిలుపునిచ్చారు. శ్రీరాముడి నిజాయతీని మా ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంది. మన విలువలు, కట్టుబాట్లను గౌరవించాలని ఆ భగవంతుడు బోధించాడు. అదే బాటలో నడుస్తూ పేదల సంక్షేమం, వారి సాధికారత కోసం మేం పనిచేస్తున్నాం అని ప్రధాని తెలిపారు. ప్రజల కలలే తమ ప్రభుత్వ హామీలని మోదీ అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సంక్షేమ పథకాలు అందరికీ చేరువకాకపోవడంతో గరీబీ హఠావో కేవలం నినాదంగా మిగిలిపోయిందని ప్రతిపక్షాలను విమర్శించారు. తమ పాలనలో చిట్టచివరి వ్యక్తికీ అభివృ‌ద్ధి ఫలాలు అందించేందుకు కృ‌షి చేస్తున్నామన్నారు.

# పోరాటానికి రూపమే అంబేద్కర్



**● పెత్తందారులకు దళితులంటే చులకన ● రాష్ట్రాన్ని దోచుకోవడమే పెత్తందారుల లక్ష్యం ● బీసీ, ఎస్సీ, ఎస్టీలపై చంద్రబాబుకు ఏ కోశానా ప్రేమలేదు ● అంబేద్కర్ భావజాలం పెత్తందారులకు నచ్చదు ● ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ● విజయవాడలో 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం జగన్ ● విజయవాడ స్వరాజ్య మైదానంలో భారీ అంబేద్కర్ విగ్రహం ● విగ్రహాన్ని జాతికి అంకితం చేసిన ఏపీ సీఎం జగన్**

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : పోరాటానికి రూపమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికీర్తించారు. పెత్తందారుల పత్రికలు చరిత్రను కూడా వక్రీకరిస్తున్నాయని, ఎల్లో మీడియాను చూస్తే పాత్రికేయం ఏ స్థాయికి దిగజారిపోయిందో అర్థం



చేసుకోవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభలో మాట్లాడుతూ పేదవాడి పిల్లలు ఎప్పటికీ పనివాళ్లుగా ఉండిపోవాలా? అంటూ ప్రశ్నించారు. పేదలు చదివే ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకోకపోవడం అంటరానితనమే. పేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుకోవడం కూడా అంటరానితనమే. పేదపిల్లలకు ట్యాబ్‌లు ఇస్తుంటే కుట్రపూరిత వార్తలు రాయడం అంటరానితనమే. దళితులకు చంద్రబాబు సెంటు భూమి కూడా ఇచ్చింది లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై చంద్రబాబుకు ఏ కోశానా ప్రేమలేదు. ప్రభుత్వం బడుల రూపురేఖలు మారిస్తే పెత్తందారులకు నచ్చడం లేదు. అంబేద్కర్ భావజాలం పెత్తందారులకు నచ్చదని సీఎం జగన్ దుయ్యబట్టారు. పెత్తందారులకు దళితులంటే చులకన. పెత్తందారీ పార్టీలకు, పెత్తందారి నేతలకు పేదలు అవసరం లేదు. రియల్ ఎస్టేట్ రాజధాని కోసం పేదల భూములు లాక్కున్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే పెత్తందారుల లక్ష్యం. గతంలో చంద్రబాబు ఎందుకు బటన్ నొక్కలేకపోయారు. చంద్రబాబు ఎందుకు సామాజిక న్యాయం అమలు చేయలేకపోయారని సీఎం జగన్ ధ్వజమెత్తారు.

**ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

విజయవాడ స్వరాజ్య మైదాన్ లో ఏర్పాటు చేసిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయ మహాశిల్పం పేరిట అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అందరినీ ఒక్కతాటిపై తీసుకురావడానికి అంబేద్కరే స్ఫూర్తి అని పేర్కొన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహం ప్రపంచంలోని ఇతర అంబేద్కర్ విగ్రహాలన్నింటి కంటే పెద్దది అని వెల్లడించారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ కు ఇకపై విజయవాడ చిరునామాగా మారుతుందని పేర్కొన్నారు. ఈ మహా విగ్రహం అందరికీ స్ఫూర్తిదాయకం అని, కానీ పెత్తందారుల పత్రికలు చరిత్రను కూడా వక్రీకరిస్తున్నాయని సీఎం జగన్ విమర్శించారు. అంబేద్కర్ భావజాలం పెత్తందార్లకు నచ్చదని అన్నారు. దళిత, బలహీన వర్గాలపై చంద్రబాబుకు ప్రేమ లేదని విమర్శించారు.

పూర్తిగా మేడిన్ ఇండియా : విజయవాడలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిగా స్వదేశీ వస్తువులతోనే రూపొందించారు. ఇందుకోసం రూ.404.35 కోట్లు ఖర్చు చేశారు. 18.18 ఎకరాల్లో ఈ భారీ ప్రాజెక్టు నిర్మించారు. దీంట్లో అంబేద్కర్ పీఠం 81 అడుగులు కాగా, ప్రధాన విగ్రహం 125 అడుగుల ఎత్తు ఉంటుంది. పీఠంపై జీ ప్లస్ 2 తరహాలో గదులు నిర్మించారు. పీఠాన్ని బౌద్ధ మత కాలచక్ర మహామండపం తరహాలో తీర్చిదిద్దారు. ఇక్కడ అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన ప్రత్యేక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. అంతేకాదు, రెండు వేల మంది సామర్థ్యంతో కూడిన కన్వెన్షన్ సెంటర్ కూడా ఉంది.

# జమిలి ఎన్నికలకు కాంగ్రెస్ నో



న్యూఢిల్లీ,, లోక్‌సభకు, వివిధ రాష్ట్రాల శాసన సభలకు, దేశవ్యాప్తంగా స్థానిక సంస్థలన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ మరోసారి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన కమిటీ సెక్రటరీ నితేన్ చంద్రకు శుక్రవారం లేఖ రాశారు. పటిష్ఠమైన ప్రజాస్వామ్యాన్ని కొనసాగించాలంటే, 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనే ఆలోచనను పక్కనపెట్టాలని, అలాగే ఇందుకోసం ఏర్పాటు చేసిన కమిటీని సైతం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 'రాజ్యాంగాన్ని తారుమారు చేసేందుకు కేంద్రం తన అధికారాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా మాజీ రాష్ట్రపతి సేవలను ఇందుకోసం వాడుకుంటుంది. ఈ చర్యను ఒకే దేశం-ఒకే ఎన్నిక ప్యానెల్ కమిటీ ఛైర్మన్గా వ్యవహరిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దు' అని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే లేఖలో పేర్కొన్నారు.

ప్రజల పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరఫున కమిటీ ప్యానెల్కు నేను ఈ మేరకు అభ్యర్థిస్తున్నాను. జమిలి ఎన్నికలపై కేంద్రం, కోవింద్ కమిటీ చేస్తున్న వ్యాఖ్యలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయి. ఈ విషయంలో వారు నిజాయితీతో వ్యవహరించాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే కాకుండా ప్రజల ఆలోచనలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం, పార్లమెంటు, కేంద్ర ఎన్నికల సంఘంపై ఉన్నాయి. ఇందుకోసం ఈ మూడు వ్యవస్థలు కలిసికట్టుగా పనిచేయాలి. ఇలాంటి ఎన్నికలకు ప్రభుత్వం పోవడం రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం. జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతూ గతేడాది అక్టోబరు 18న ప్యానెల్ కమిటీ కార్యదర్శి నితేన్ చంద్ర ప్రతిపక్షాలు సహా దేశ పౌరులకు బహిరంగ లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే దీనికి ప్రతిస్పందనగా తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఈ వ్యవహారంపై తమ పార్టీ వైఖరిని మరోమారు లేఖ ద్వారా తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణపై కేంద్ర కమిటీ ఏర్పాటు



ఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అన్న మాట ప్రకారం కమిటీని ఏర్పాటు చేశారు. క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృ‌త్వంలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో కేంద్ర హోం శాఖ, న్యాయశాఖ, గిరిజన , సామాజిక, న్యాయ శాఖల కార్యదర్శులు ఉంటారు.

# దార్శనికుడు ప్రసాద్ రెడ్డి

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర విశ్వవిద్యాలయ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపచేసిన ఘనత ఆయన సొంతం..విద్యార్థులే తన కుటుంబం అంటూ వారి అభ్యున్నతే తనకు ప్రధానమని విశ్వసించిన నిస్వార్థ ఆచార్యుడు ఆయన. నాలుగేళ్ళుగా ప్రతీ క్షణం వర్సిటీ ప్రగతికే వెచ్చించిన వ్యక్తిత్వం ఆయనది. విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను ఇనుమడింపచేస్తూ నవ్య ఆలోచనలతో ముందడుగు వేశారు. నూతన ప్రాజెక్టులను చేపట్టారు. విశ్వవిద్యాలయ ప్రగతికి బాటలు వేసిన అసామాన్యుడు ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి. ఈయన కృ‌షి, పట్టుదలను గుర్తించే రాష్ట్ర ప్రభుత్వం మరోసారి బాధ్యతలను అప్పగించింది. రెండో పర్యాయం ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా శనివారం ఉదయం 10 గంటలకు ఏయూ పరిపాలనా భవనంలో వీసీ కార్యాలయం నుంచి ఆయన బాధ్యతలను చేపట్టనున్నారు.

**నాక్ డబుల్ ప్లస్ గ్రేడ్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో నాక్ డబుల్ ప్లస్ గ్రేడ్‌ని సాధిం చింది. దీనితో పాటు 3. 74 సిజిపివఏతో సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఆచార్యుల కొరత ఉన్న సమయంలో కూడా ఏయూ ఇంతటి విశిష్ట ర్యాంకిం గ్‌ను సాధించడం జాతీయ స్థాయిలో తొలి మూడు విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూని నిలపడం వెనుక ఆచార్య ప్రసాద రెడ్డి అవిశ్రాంత కృ‌షి ఉంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకే కాకుండా, కేంద్రీయ విశ్వవిద్యాలయాల కంటే మెరుగైన స్కోర్ ఏయూ సాధించడం సర్వసాధరణ విషయం కాదు. ప్రణాళికా బద్ధంగా ఏయూలో జరిగిన అభివృ‌ద్ధిని స్వయంగా వీక్షించిన నాక్ కమిటీ చైర్మన్‌తో సహా సభ్యులు వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కార్యదక్షతను కొనియాడారు. నాక్ గుర్తింపు ఏఎయూకు 2030 వరకు వర్తిస్తుందని నాక్ పేర్కొంది.

**విపత్కర సమయాల్లో సైతం :** కోవిడ్ వంటి విపత్కర సమయాల్లో సైతం సకాలంలో పరీక్షలు పూర్తిచేసి, ఫలితాలను నిర్దేశిత సమయం కంటే ముందుగానే అందించారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్లేస్‌మెంట్ అధికారులను నియమించి, ఇంజనీరింగ్‌తో సమానంలో ఆర్ట్స్, సైన్స్ కోర్సుల విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్‌ను కల్పించి నూతన ఒరవడికి నాంది పలికారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్లేస్‌మెంట్ లెటర్స్‌ని అందించి వేలాదిమంది కుంటుంబాలలో సంతోషాలను నింపారు.



స్విట్జర్లాండ్ దేశపు దావోస్ నగరంలో జరిగిన 'వరల్డ్ ఎకనమిక్ ఫోరం-2023' అనబడే ప్రపంచ సంపన్నుల సదస్సు వేదికగా విడుదల చేసిన 'సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ - ది ఇండియా సప్లిమెంట్' నివేదిక పలు ఆసక్తికర, ఆశ్చర్యకర విషయాలను వెల్లడించింది. అత్యంత సంపన్నులు, కడు పేదల మధ్య పెరుగుతున్న అగాధాలతో ప్రపంచ జనాభాలో అధిక శాతం ఆకలి చావుల అంచున నిలబడ్డారని తేల్చింది. 2021లో భారత దేశంలోని ఒక శాతం సంపన్నుల వద్ద 40.5 శాతం సంపద మూలుగుతుండగా, 50 శాతం పేదల వద్ద 3 శాతం సంపద మాత్రమే ఉందని తెలుస్తున్నది. కరోనా మహావిపత్తు ప్రారంభం నుంచి (మార్చి -2020) నవంబర్ 2022 వరకు బిలియనీర్ల సంపద 121 శాతం పెరిగినట్లు (రోజుకు 3608 కోట్లు నిమిషానికి 2.5 కోట్లు) విశ్లేషించారు. అత్యంత ధనవంతుల సంఖ్య పెరుగుతూ, నిరుపేదల సంఖ్య 19 కోట్ల -35 కోట్లకు పెరిగినట్లు తెలుస్తున్నది. దేశంలోని 10 శాతం అత్యధిక ధనవంతుల నుంచి 3 శాతం జీయస్‌టీ పన్నులు, 50 శాతం దిగువ వర్గాల బడుగుల నుంచి 64 శాతం జీయస్‌టీ వసూలు అవుతునట్లు వివరించారు. బిలియనీర్ల నుంచి 20 శాతం పన్నులు వసూలు చేసినపుడు వచ్చే డబ్బుతో 5 మిలియన్ పాఠశాల ఉపాధ్యాయులకు ఒక ఏడాది వేతనాలు ఇవ్వవచ్చని అంచనా వేశారు. 2020 - 22

## ధనవంతులదే రాజ్యం - బడుగులదే ఆకలి భారతం

మధ్య భారత బిలియనీర్ల సంఖ్య 102 నుంచి 166కు పెరిగినట్లు తేల్చగా, భారత్‌లో అత్యధికంగా 23 కోట్ల కడుపేదలు ఉన్నట్లు గమనించారు. దేశంలోని 100 అత్యంత ధనవంతుల వద్ద 54.12 లక్షల కోట్ల సంపద పోగు అయ్యిందని, ఈ సంపదతో కేంద్ర ప్రభుత్వం 18 మాసాలు దేశాభివృద్ధికి కావలసిన నిధులు విడుదల చేయవచ్చని పేర్కొనబడింది. 2022లో భారతీయ సంపన్నుడు గౌతం అదాని సంపద 46 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది. దురదృష్టకరంగా భారతదేశం బిలియనీర్ల నందనవనంగా నిలిచిన భారతదేశం, పేదలకు మాత్రం ఆకలి రాజ్యంగా మారినట్లు ఆక్స్‌ఫాం వ్యాఖ్యానించడాన్ని ఓ హెచ్చరికగా తీసుకోవాలి.

భారతంలో నెలకొన్న ప్రధాన సమస్యల్లో ఆకలి, అవిద్య, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆరోగ్య సంక్షోభం, అధిక జనాభా లాంటివి గుర్తించారు. బిలియనీర్లు అధిక లాభాలతో దూసుకుపోతున్న వేళ పేదలు కనీస అవసరాలకే నానా తంటాలు పడుతున్నారు. 2018లో 190 మిలియన్ల పేదలు ఉండగా, 2022లో వారి సంఖ్య 350 మిలియన్లకు ఎగబాకడం గమనించారు. 2022లో ఐదేళ్ల లోపు పిల్లల మరణాల్లో 65 శాతం ఆకలి చావులే కారణమని తేల్చారు. ధనవంతులకే దేశ ఫలాలు అందుతున్నట్లు, పేదలు పట్టెడన్నానికి పరితపిస్తున్నట్లు విశ్లేషించారు. 2020 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా ఒక శాతం జనాభా 66 శాతం నూతన సంపదను చేజిక్కించుకున్నారని, 90 శాతం దిగువ తరగతి జనాభా అతి తక్కువ (ఆరు రెట్లు తక్కువ) సంపద పొందారని వర్ణించబడింది. గత నాలుగు దశాబ్దాలుగా ఆసియా, ఆఫ్రికా, యూరోప్, యూయస్ లాంటి దేశాల్లో ధనవంతులపై పన్నులు తగ్గించడంతో పాటు పేదల వద్ద సరుకుల కొనుగోలు రూపంలో పన్నులు అధికంగా పొందినట్లు వివరించారు. భారత్‌లో కూడా పేదలపై పన్నుల పోటు పెంచడం, ధనికులపై పన్నులు తగ్గించడం అనాదిగా జరుగుతోంది. 2019లో కేంద్రప్రభుత్వం కార్పొరేట్ పన్నులను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించగా, నూతన కంపెనీలకు 15 శాతం పన్నులు మాత్రమే వేశారు. కార్పొరేట్లకు తగ్గించిన పన్నుల మొత్తం దాదాపు ఒక లక్ష కోట్లుగా అంచనా వేయగా, ఈ మొత్తంతో 1.4 ఏండ్లు పనికి ఆహారం పథకాన్ని నిర్వహించవచ్చని అంచనా వేశారు.

కుబేరుల ఎదుగుదలకు పరోక్షంగా కారణమైన బడుగుబలహీన వర్గాలు, ఆదివాసీలు, ముస్లిమ్‌లు, మహిళలు, అసంఘటిత వర్గాల పరిస్థితి పెనెంలోంచి పొయ్యిలో పడినట్లు అవుతున్నది. ధనికుల కన్న పేదలు కట్టే పన్నుల రేటు అధికంగా ఉండడం ఆక్షేపణీయం. నేటి ప్రభుత్వాలు కుబేరుల నుంచి అధిక సంపద పన్నులు, వారసత్వ పన్నులు వేస్తూ రాబడి పెంచకపోవడం వల్ల అసమానతలు, లింగ భేదాలను తగ్గించే ప్రయత్నాలు సఫలం కావడం లేదు. వసూలు చేసిన పన్నులతో సామాజిక భద్రతలు, ప్రజారోగ్యం, ఉచిత విద్య, ప్రజా సేవలు, వాతావరణ మార్పుల కార్యాలు, అంకుర సంస్థలను పటిష్ట పరచడం చేయాలి. కరోనా విపత్తు కాలంలో లాభాలర్జించిన సంపన్నుల నుంచి కనీసం 30 శాతానికి పైగా పన్నులు వసూలు చేయాలని 80 శాతం ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కుబేరుల నుంచి 5 శాతం అధికంగా పన్నులు వసూలు చేయడంతో లభించిన నిధులతో 200 కోట్ల ప్రపంచ మానవాళిని పేదరిక ఊబిలోంచి బయటకు లాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించడానికి సూపర్ రిచ్ వర్గం నుంచి అధిక పన్నులు వసూలు చేయడం, పేదలపై పన్ను భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి ప్రభుత్వాలు కృషి చేయాలని సూచనలు కూడా ఇవ్వడం ఈ నివేదిక ప్రత్యేకతని చెప్పాలి. లింగ వివక్ష, ఆర్థిక సామాజిక అసమానతలను రూపుమాపడానికి కుబేరుల నుంచి ఆదాయ పన్నులు అధికంగా వసూలు చేస్తూ దిగువ తరగతి వర్గాలకు సంబంధించిన పన్నులను తగ్గించాలి.

ధనవంతులు స్వచ్ఛందంగా పన్నులను సక్రమంగా చెల్లిస్తూ నిరుపేద భారతాన్ని పైకి తీసుకురావాలని ప్రభుత్వాలు, సాధారణ ప్రజలు కోరుకుంటున్నారు. సంపద కూడబెట్టడానికి కాదని, కడు పేద అర్హులకు పంచడానికని, అన్నదానం ప్రాణ దానంతో సమానమని తెలుసుకోవాలి.



## సూడాన్ సద్దుమనిగేదెప్పుడు...?

- యుద్ధంతో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులు
- మైగ్రేషన్ రంగంలో పనిచేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ
- మిలియన్ మందికి పైగా వ్యక్తులకు, నగదు సహాయం
- హింసను తక్షణమే ముగించాలంటున్న మానవ హక్కుల సంఘాలు
- అడ్డంకుల కారణంగా సహాయం అందించడం సవాలుగా మారుతోంది

**జనక మోహన రావు**
**8247045230**

15 ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు - సుడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్ మరియు పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్‌లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ మరియు లిబియాలో సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి మరియు తక్షణ కాల్పుల విరమణ అవసరం. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్‌లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐ.ఒ.యం) డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పనిచేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసం కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇప్పుడు గతంలో కంటే, ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ మరియు దీర్ఘకాలిక పరిష్కారాల వైపు వెళ్లడానికి మాకు అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు.

అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు, శరణార్థులు, తిరిగి వచ్చినవారు మరియు మూడవ-దేశ పౌరులతో సహా సంఘర్షణ కారణంగా ప్రభావితమైన 1.2 మిలియన్ల మందికి మద్దతుగా ఐ ఒ యం 2024లో 307 యు.యస్ మిలియన్ల కోసం విజ్ఞప్తిని ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటివరకు సుడాన్ మరియు పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికి పైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది - కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి. యు యన్ హైకమిషనర్ నియమించిన మానవ హక్కుల నిపుణుడు నౌయిసర్ హింసను తక్షణమే ముగించాలని మరియు పౌర పాలనకు మారాలని పిలుపునిచ్చారు. సుడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్ మరియు పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్నందున, మానవ హక్కులు మరియు అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి మరియు తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరుపక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం చాలా కీలకం అని సూడానీస్ పౌర సమాజ ప్రతినిధులతో రెగ్యులర్ సమావేశాలలో మానవ బాధల యొక్క భయంకరమైన నివేదికలను తెలియ జేస్తున్నాయని ఇందులో రెండు పక్షాల ఏకపక్ష నిర్బంధ కేసులతో సహా సంఘర్షణకు సంబంధించిన వందలాది అనుమానాస్పదమైన బలవంతపు అదృశ్యాలు జరిగాయని అన్నారాయన. నౌయిసర్ జాతిపరంగా ప్రేరేపించబడిన హింస మరియు ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా డార్ఫర్ ప్రాంతంలో, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మరియు అనుబంధ అరబ్ మిలీషియా ఆఫ్రికన్ మసాలిత్ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల నిర్బంధానికి సంబంధించిన నివేదికలు మరియు పౌరులను పాపులర్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకు పైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతో సహా మానవతా సహాయం మరియు రక్షణ అవసరం. మహిళలు మరియు బాలికలపై లైంగిక హింసకు సంబంధించిన తీవ్ర ఆందోళనకరమైన ఖాతాలు కూడా ఉన్నాయి, వాటిలో ఎక్కువ భాగం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ సభ్యులు మరియు వారి అనుబంధ మిలీషియాచే నేరారోపణ చేయబడుతున్నాయి. సుడాన్ అత్యంత సారవంతమైన భూమి. ఆహారం అయిపోతోంది మరియు లక్షలాది మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే అపారమైన అవసరం ఉన్నప్పటికీ కొనసాగుతున్న శత్రుత్వాలు నిరంతర అభద్రత మానవతావాద కార్మికులపై దాడులు మరియు బ్యూరోక్రాటిక్ అడ్డంకుల కారణంగా సహాయం అందించడం చాలా సవాలుగా ఉంది అని నౌయిసర్ చెప్పారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కనీసం 45 మంది సహాయక కార్మికులు చంపబడ్డారు లేదా నిర్బంధించబడ్డారు. దాదాపు అందరూ సూడానీస్ జాతీయులు. ఇంధన కొరత మానవతా సిబ్బంది మరియు సరఫరాల కదలికను ప్రభావితం చేస్తూనే ఉంది మరియు కోల్డ్ చైన్ స్టోరేజీని నిర్వహించడం మరియు నీటి పంపులను అమలు చేయడం వంటి కార్యకలాపాలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది కొనసాగకూడదు. పౌరులను రక్షించే ప్రాథమిక బాధ్యత కలిగిన సుడాన్ ప్రభుత్వం, అవసరమైన వారందరికీ తగినంత సహాయం అందేలా మరియు సంఘర్షణతో ప్రభావితమైన జనాభాకు మానవతావాద చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

## ఎంపీ ఎన్నికల్లో పోటీకి జంకుతున్న బీఆర్ఎస్ సీనియర్లు

- ఓటమి నుండి తీరుకొని బారాస
- పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశాల్లో నిరాశతో శ్రేణులు
- ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వెనుకడుగు వేస్తున్న నేతలు
- సమీక్ష సమావేశాల్లో ధైర్యాన్ని నూరి పోస్తున్న కేటీఆర్, హరీష్ రావులు
- ప్రతిపక్ష పరిస్థితుల్లో 16 సీట్లలో ఎలా గెలుస్తుంది అన్న చర్చ
- సమీక్షా సమావేశల్లో బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చాలని డిమాండ్
- పార్టీ పేరు మారితే ఎంపీ సీట్లు గెలిచే అవకాశం ఉందా?




**విద్య వెంకట్ -తెలంగాణ బ్యూరో**
**9391618181**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి పాలైన బీఆర్ఎస్ ఇప్పుడు త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల పైన ప్రధానంగా దృష్టి సారించింది. ఓటమిని ఊహించలేని భారత రాష్ట్ర సమితి ఒక్కసారిగా అధికారాన్ని కోల్పోవడంతో పార్టీ శ్రేణుల్లో నిరాశ నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతోంది మరోవైపు పార్టీని చక్కదిద్దే ప్రయత్నంలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచే పనిలో ఉన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావులు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకారం చూస్తే తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి మూడు లేదా ఐదు నియోజకవర్గాలే గెలిచే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మెదక్, జహీరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధిలో మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల, హైదరాబాద్ జిల్లాలో సికింద్రాబాద్ పార్లమెంట్ గెలుపొందేందుకు అవకాశాలు ఉన్నాయి ఒకవైపు అధికార పార్టీ 6 గ్యారంటీల హామీలను అమలుపరిచి పార్లమెంటు ఎన్నికల్లో ఈ ఐదు స్థానాలను సైతం తమ ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ ఈనెల 22వ తేదీన ప్రారంభించబోయే రామ మందిరం ప్రచారాన్ని విస్తృతం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందేందుకు ప్రయత్నిస్తుంది. రెండు జాతీయ పార్టీలు ఈ విధంగా ఎన్నికల్లో గెలుపొంది ఎందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుంటేలోక్ సభ ఎన్నికలలో సత్తా చాటాలని నిర్ణయించిన క్రమంలో నియోజకవర్గల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు.

కార్యకర్తలు కష్టపడి పని చేసి మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో ఏడింటికి ఆరు అసెంబ్లీ సీట్లు గెలిపించార గెలిపించారని, మెదక్ అసెంబ్లీ సీటు ను తక్కువ ఓట్లతో కోల్పోయాం మెదక్ పరిధిలో ఎక్కువ సీట్లు గెలిపించి కేసీఆర్ పేరును కార్యకర్తలు నిలబెట్టారని అందరికీ శిరస్సు వంచి అన్న నమస్కరిస్తున్నానని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే ట్రబుల్ షూటర్ గా పేరుందిన హరీష్ రావే కార్యకర్తలను బతిమిలాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ ఓటమి తాత్కాలికమే శాశ్వతం కాదని, గెలిచినప్పుడు పొంగిపోలేదు, ఇపుడు కుంగి పోయేది లేదు కేసీఆర్ కూడా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని కార్యకర్తలకు ధైర్యాన్ని నూరి పోసే ప్రయత్నం చేస్తున్నారు. అంతేగాకఎన్నో అవమానాలు భరించి కూడా కేసీఆర్ నిలబడ్డారు కనుకే తెలంగాణ సాధించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఈ ఓటమి ని స్వీకరించి మరో గెలుపు కోసం అడుగులు వేద్దామని,పార్టీ బలోపేతం గురించి కార్యకర్తలు విలువైన సూచనలు చేశారు. వాటిని కచ్చితంగా అమలు చేస్తాం చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ పథకాల అమలులో పోటీ పడ్డారు ఇపుడు కాంగ్రెస్ వాళ్ళు అక్రమ కేసుల బనాయింపుల్లో పోటీ పడుతున్నారని విమర్శించారు. .పోలీసులను వాడుకుని బీ ఆర్ ఎస్ కార్యకర్తలను భయ భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ అయినా భయపడేది లేదు పోలీస్ స్టేషన్లు జైళ్లు పోరాటాలు మనకు కొత్త కాదు, ఏ కార్యకర్త కు ఏం జరిగినా బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలం అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. 39 మంది ఎమ్మెల్యేలం బస్సు వేసుకుని భాదితుల దగ్గరికి వచ్చి అండగా ఉంటామని స్పష్టం చేశారు. రైతు బంధు విషయంలో కేసీఆర్ కున్న చిత్తశుద్ధిని, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, కరోనా సమయం లోనూ కేసీఆర్ రైతు బంధు నిలుపలేదన్నారు. బీ ఆర్ ఎస్ బీజేపీ బీ టీం అనే దుష్ప్రచారాన్ని కార్యకర్తలు గట్టిగా తిప్పి కొట్టాలి, అదానీ ప్రధాని ఒక్కటి అని ఆరోపించిన రేవంత్ రెడ్డి అదానీ తో ఒప్పందాలు ఎందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడని ప్రశ్నించారు.

ఈ సారి కూడా మెదక్ పార్లమెంటు సీటును భారీ మెజారిటీ తో గెలుపొందాలని, కొందరు బీఆర్ఎస్ పార్టీ నుంచి అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారు. పార్టీ నుండి వెళ్లిపోయే వారిని చెత్త పార్టీ నుంచి వెళ్ళిపోతోందని భావిద్దాం, ఆపద సమయంలో పార్టీ కి అండగా ఉన్న వాళ్ళే మనోళ్లు, కాంగ్రెస్ మేనిఫెస్టో నే మనకు ఆయుధం అన్నారు.ముల్లును ముల్లు తోనే తీద్దాం, ఎవ్వరూ అధైర్య పడొద్దు, భవిష్యత్ లో వచ్చేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే వస్తుందని నమ్మకాన్ని కలిగించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత నిజమైన మార్పు వస్తుంది, సోషల్ మీడియా లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఇక పై సమర్థంగా తిప్పికొడతాం, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు ఏర్పాటుచేసి సుశిక్షుతులైన సైనికులం తయారు చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావులు. అయితే లోక్ సభ నియోజకవర్గాల సమీక్షతోపాటు, నిర్వహిస్తున్న సన్నాహక సమావేశాలలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చాలా జిల్లాలలో లోక్సభ ఎన్నికలలో పోటీ చేయడానికి చాలామంది సీనియర్లు వెనకడుగు వేస్తున్నట్లుగా తెలుస్తుంది. తెలంగాణ అసెంబ్లీ ఫలితాలు లోక్సభ ఎన్నికల ఫలితాలలోను రిపీట్ అవుతాయని భావిస్తున్న నేపథ్యంలో ఈ ఎన్నికలలో పోటీ చేయడానికి చాలామంది సీనియర్లు ఆసక్తి చూపించడం లేదని సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన నాటి నుండి తాము హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రెండు హామీలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తోంది. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ పరిధిని పదిలక్షల రూపాయలకు విస్తరిం చింది. ఇక మిగతా హామీలను కూడా నెరవేర్చడానికి ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ పైన ప్రజలలో ప్రస్తుతానికి ఎటువంటి వ్యతిరేకత లేదు. దీంతో లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసినా కాంగ్రెస్ కు ఫలితాలు అనుకూలంగానే వస్తాయని బీఆర్ఎస్ పార్టీ నేతలు భావిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేస్తే అనవసరంగా ఓటమిపాలు అవుతామని భయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ట్రెండ్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే వచ్చే లోక్ సభ ఎన్నికలలో పోటీకి చాలామంది ససేమిరా అంటున్నారు. లోక్సభ ఎన్నికలలో పోటీ చేయడం డబ్బులు వృధా తప్ప వేరే కాదని భావిస్తున్నారు. ఒకపక్క కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 16 స్థానాలను లోక్సభ ఎన్నికలలో బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని చెబుతు న్నారు. అధికారంలో ఉన్నప్పుడే 9 స్థానాలకు పరిమితమైన బీఆర్ ఎస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 16 సీట్లలో ఎలా గెలుస్తుంది అన్న చర్చ ప్రస్తుతం బీఆర్ఎస్ నేతల్లోనే కొనసాగుతోంది. ఇక ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వచ్చింది లేదు. ఆయన వచ్చిన తర్వాత ప్రజల నుండి రెస్పాన్స్ ఎలా వస్తుంది అనేది చూశాక ఆలోచిద్దాం అనుకుంటున్న వాళ్ళు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న పాజిటివ్ వేవ్ ఉన్న నేపథ్యంలో లోక్ సభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ ఎస్ పార్టీ నేతలు భయపడుతున్నారు. లోక్‌సభ నియోజకవ ర్గాల వారీగా లేదా జిల్లాల వారీగా ఎమ్మెల్సీలను సమన్వ యకర్తలుగా నియమించే అవకాశం ఉంది. అయితే సమన్వయకర్తలుగా నియమించి కేవలం నామమాత్రంగా ఉంచితే ఫలితం ఉండదని కొందరు ఎమ్మెల్సీలు, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అటు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డిపై పార్టీ ఫిరాయింపుల కింద అనర్హత వేటు వేయాలని కోరుతూ ఛైర్మన్ ముందు పిటిషన్ దాఖలు చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం రాజేంద్ర నగర్ భారత రాష్ట్ర సమితికి చెందిన ప్రకాష్ గౌడ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో సమావేశమైన విషయం సైతం రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీంతో ఇతర పార్టీల నుండి భారత రాష్ట్ర సమితిలోకి వచ్చిన ఎమ్మెల్యేలు ఉంటారా అధికార పార్టీలో చేరిపోతారా అన్న చర్చ సైతం కూడా తెరపైకి వచ్చింది. ఇదే గనక జరిగితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఎదురీదాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. భారత రాష్ట్ర సమితి అధికారాన్ని కోల్పోయిన తర్వాత తాము గుర్తుకొచ్చామంటూ పార్టీ స్థాపించినప్పటి నుండి ఉన్న కార్యకర్తలు హరీష్ రావు కేటీఆర్ ల ముందే ప్రశ్నించడం బారాస జీర్ణించుకోలేకపోతోంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమను ఏమాత్రం పట్టించుకోలేదని ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టి ఆర్థికంగా కృంగిపోయిన తమను పార్టీ అధికారం కోల్పోగానే ఉపయోగించుకుంటారా అన్న విధంగా పార్లమెంటరీ సమీక్ష సమావేశాల్లో పార్టీ శ్రేణులు ఎదురు తిరగడం బట్టి చూస్తే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 16 ఎంపీ స్థానాలను ఏ విధంగా గెలుచుకుంటుందో ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది.

## రాజస్థాన్ హైకోర్టు ఆవరణలో మనువు విగ్రహాన్ని తొలగించాలి

ఈరొజు నాయకులు రాతిబొమ్మలతో రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారు. రామమందిరం పేరుతొ ప్రజలలో పేరుకుపోయిన భక్తిని మతాన్ని ఉపయోగించుకుని మోడీ మరలా ప్రధాని కావాలని చూస్తున్నాడు.నెను అందుకేపుట్టాను అన్నట్లుగా ఆయనవ్యవహారం ఉంది . ఇక్కడ రాష్ట్రముఖ్యమంత్రి కూడా బెజవాడలో 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహాన్ని ఏర్పటుచేసి ఓట్లు పొందాలని చూస్తున్నాడు. ఎవరయినా మంచి పరిపాలన చేసి , ప్రజల మెప్పుపొంది ఎన్నికలలో గెలవచ్చు ఎవరికి అభ్యంతరం ఉండదు . అయితే రాజ్యాంగబద్దంగా వ్యవహరించవలసిన న్యాయవ్యవస్త కూడా మతానికో , ఇంకోదానికో లోనై వ్యవహరించటం సరిఅయినదికాదు. హిదూమతానికి పవిత్రగ్రంథం మనుధర్మశాస్త్రం.

బ్రిటీష్ వాళ్ళు రాకముందు మనదేశంలో అంతాకూడా మనుధర్మ శాస్త్రంలోని సూత్రాలప్రకారమే నడిచింది .స్వతంత్రం వచ్చిన తరువాత రాజ్యాంగము ప్రకారం పారిపాలన చెయ్యాలి. అందరు కూడా దానిప్రకారం పనిచేస్తామని ప్రమాణము చేసినవారే ! జడ్జీలు కూడా అలాగె ప్రమాణము చేసినవారే !మరి ఒకమతస్తులు ఆరాధించే మనుధర్మశాస్త్రము వ్రాసిన " మనువు " విగ్రహాన్ని రాజస్థాన్ రాష్ట్రములోని జైపూర్ హైకోర్టు ప్రాంగణములో 198 9 మార్చిలో ఏవిధంగా ఏర్పాటుచేసారో చెప్పాలి . ఇదిఖచ్చితంగా రాజ్యాంగ వ్యతిరేక చర్య.ఖచ్చితముగా ఈవిగ్రహాన్ని అక్కడినుండి తొలగించాలి. మనుషులందరు ఒకటికాదు , కులాలబట్టి ఒకరు గౌరవింపదగిన వారు , ఒకరు అంటరానివారు , వీరు మూతికిముంత , ముడ్డికి చేట కట్టుకొనితిరగాలి అనివ్రాసిన మనువు విగ్రహం సాక్షాత్తు న్యాయం చెప్పవలసిన కోర్టుల్లో ఎలా ఏర్పాటుచేస్తారు ?సూద్రుడు తప్పుచేస్తె తలతీసేయ్యాలి , చెయ్యినరకాలి , నాలిక కోసేయ్యాలి , చెవిలోసీసం పొయ్యాలి , అదే తప్పు బ్రహ్మడు చేస్తే క్షమించి వదిలెయ్యాలి అనిచెప్పే ధర్మశాస్త్రాన్ని వ్రాసిన మనువు విగ్రహం ఏర్పాటుకు సిగ్గువెయ్యలేదా ఆప్రభుత్వానికి ?మనుధర్మశాస్త్రము ఒకటవ అధ్యాయము 30 శ్లోకములో బ్రహ్మ లోకవిస్తరణ కోసం తన ముఖమునుండి బ్రాహ్మడిని , భుజాలనుండి క్షత్రి యులను , తొడలన ఁడి వైస్యులను , పాదాలనుండి సూద్రులను పుట్టించాడట !

ఇంతటి అశాస్త్రీయమైన రాతలురాసిన మనువు విగ్రహం , న్యాయాన్ని చెప్పవల సిన కోర్టుప్రాంగణములో ఎలా ఎర్పాటుచేస్తారు ?ఐదవ అధ్యాయము 148 శ్లోకములో స్త్రీ బాల్యములో తండ్రివద్ద , యవ్వనంలో భర్తవద్ద, భర్తచనిపోయిన తరువాత పుత్రుల వద్ద ఉండాలితప్ప స్త్రీలకు స్వేచ్ఛలేదు అనిచెప్పిన మనువు కు విగ్రహం చేసినవారు స్త్రీలపట్ల ఎలావ్యవహరిస్తారు ,?.అదే అధ్యాయంలో 154 శ్లోకములో భర్త సదాచారుడు కాకున్నాను , వ్యభిచా రుడైనను , మంచిగుణములు లేకున్నను ఎల్లపుడు భర్తను దేవునివలె పూజింపవలెను ....ఔరా ..ఏర్పాటుచేసినవారు దీనికి ఏమి చెపుతారు ఇంతటి అశాస్త్రీయమైన , అమానవీయమైన గ్రంధాన్ని వ్రాసిన మనువు విగ్రహాన్ని రాజస్టాన్ హైకోర్టు ప్రాంగణంనుండి తక్షణమె తొలగించాలి..

**నార్నెవెంకటసుబ్బయ్య.**
**9290617819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఫోన్‌పే టూ-వీలర్ డిజిటల్ ఇన్సూరెన్స్

భారతదేశంలో గత 2 సంవత్సరాల్లో టూ-వీలర్ డిజిటల్ ఇన్సూరెన్స్ జారీలో 65%కు పైగా వృద్ధి సాధించడానికి తమ కృషి దోహదపడిందని నేడు ప్రకటించింది. భారతీయ ఇన్సూరెన్స్ పరిశ్రమ ఎదుగుదలతో పాటు, వినియోగదారుల్లో విశ్వాసం పెరగడం వల్ల డిజిటల్ ఛానెల్స్ ద్వారా ఇన్సూరెన్స్‌ను కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఈ గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ సంస్థ 7.5 కోట్ల వెహికల్ ఇన్సూరెన్స్ కొటేషన్‌లను, పలు ఇన్సూరెన్స్ ఉత్పత్తులను కలిపి మొత్తం 40 కోట్ల కొటేషన్లను జారీ చేయడంలో తోడ్పడింది. ఫోన్‌పే 2021 సెప్టెంబర్ నుండి తన ప్లాట్‌ఫామ్‌లో ఇన్సూరెన్స్‌ను జారీ చేయడం ప్రారంభించింది. అప్పటి నుండి మొత్తం 90 లక్షలకు పైగా పాలసీలను, గత సంవత్సరంలోనే 40 లక్షలకు పైగా పాలసీలను విక్రయించింది. డిజిటల్ ఇన్సూరెన్స్ మార్కెట్ 24% సిఏజిఆర్ మేర వృద్ధిని నమోదు చేస్తుండగా, ఈ వృద్ధిలో ఎక్కువ భాగం ఫోన్‌పే నుండి వస్తోంది.




## లాభాలతో ముగిసిన సూచీలు

● సెన్సెక్స్ దాదాపు 500 పాయింట్లు ఎగబాకగా..

● నిఫ్టీ 21,600 మార్క్ దాటింది

ముంబయి: మూడు రోజుల వరుస నష్టాల నుంచి దేశీయ మార్కెట్లు కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా వెల్లువెత్తిన కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. ఫలితంగా శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు 500 పాయింట్లు ఎగబాకగా.. నిఫ్టీ 21,600 మార్క్ దాటింది. క్రితం సెషన్‌లో 71,186 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్ ఉదయం 600 పాయింట్లకు పైగా లాభంతో 71,786.74 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఒక దశలో 71,895.64 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. మధ్యలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో కాస్త ఒత్తిడికి గురైన సూచీ చివరకు 496.37 పాయింట్లు లాభపడి 71,683.23 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 160.15 పాయింట్లు పెరిగి 21,622.40 వద్ద స్థిరపడింది.

డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు పెరిగి 83.06గా ముగిసింది. నేటి ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు రాణించాయి. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్స్యూరెన్స్ షేర్లు లాభపడగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, దివిస్ ల్యాబ్స్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టపోయాయి. ఆటో, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, లోహ, చమురు రంగ సూచీలు 1-2శాతం మేర పెరిగాయి.

## చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు అర్జెంటీనాతో లిథియం అన్వేషణ ఒప్పందంపై భారత్ సంతకాలు



న్యూఢిల్లీ: కర్బన ఉద్గారాలను తగ్గించే దిశలో అర్జెంటీనాలో ఐదు లిథియం బ్లాకుల అన్వేషణకు సంబంధించి భారత ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. లిథియం దిగుమతి కోసం భారతదేశం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. లిథియం అన్వేషణ, మైనింగ్ కోసం అర్జెంటీనాతో భారత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఇది 15,703 హెక్టార్ల విస్తీర్ణంలో ఐదు లిథియం ఉప్పునీటి బ్లాకులతో కూడిన భారతదేశపు మొదటి లిథియం అన్వేషణ మరియు మైనింగ్ ప్రాజెక్ట్. భారతదేశం, అర్జెంటీనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా, మైనింగ్ రంగం యొక్క స్థిరమైన అభివృద్ధికి దోహదం చేస్తుంది, వివిధ పరిశ్రమలకు అవసరమైన క్లిష్టమైన, వ్యూహాత్మక ఖనిజాల కోసం వాతావరణాన్ని అందిస్తుంది అని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రకటన. అనువైన మరియు విభిన్న సరఫరా గొలుసు నిర్ధారిస్తుంది అని ప్రకటన జోడించబడింది. ఇప్పటి వరకు లిథియం కోసం భారత్ చైనా, ఆస్ట్రేలియా, అర్జెంటీనా వంటి దేశాలపై ఆధారపడుతోంది. భారతదేశం యొక్క కొత్త ఒప్పందం తరువాత, ఈ ముఖ్యమైన ఖనిజంపై చైనా నియంత్రణ మాత్రమే కాకుండా, లిథియం మైనింగ్లో భారతదేశం కూడా దానితో పోటీ పడగలదని అంచనా. ఇది కాకుండా, జమ్మూ కాశ్మీర్‌లోని రియాసిలో 59 లక్షల టన్నుల లిథియం నిల్వలను కనుగొన్నట్లు గత ఏడాది ఫిబ్రవరిలో భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడి నుంచి సరఫరా ప్రారంభమైతే చైనాపై భారత్ ఆధారపడటం దాదాపుగా ముగిసిపోతుంది.


## ఎయిర్ ఇండియా మొదటి ఎయిర్‌బస్ ఏ350 ప్రారంభం




హైదరాబాద్: భారతీయ విమానయానానికి మైలురాయి ఎయిర్ ఇండియా తన మొట్టమొదటి ఎయిర్‌బస్ ఏ350 విమానాన్ని ఆరంభించింది. దీనిని పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వింగ్స్ ఇండియా 2024 సందర్భంగా అధికారికంగా ప్రారంభించారు. ప్రపంచ విమానయాన పరిశ్రమలో ఎదుగుతున్న ఎయిర్ ఇండియా రానున్న అత్యాధునిక విమానాల రాకను సూచిస్తోంది.

ఈ సందర్భంగా ఎయిర్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మేనేజింగ్ డైరెక్టర్ కాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ ఏ350 ఎయిర్ ఇండియాకు గేమ్ ఛేంజర్ అని అన్నారు. ఇది మా ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా కొత్త మార్గాలను, విస్తరణకు అవకాశాలను కూడా తెరుస్తుంది. 2024 మధ్యలో ప్రారంభమయ్యే మా లెగసీ వైడ్‌బాడీ ఎయిర్‌క్రాఫ్ట్ యొక్క పూర్తి ఇంటీరియర్ రీఫిట్‌తో పాటు, ఫ్లీట్, ఉత్పత్తి యొక్క ఈ అప్‌గ్రేడేషన్ ఎయిర్ ఇండియా తిరిగి రావడానికి కీలక స్తంభం. ప్రపంచ విమానయానంలో ఏ 350 ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లనుందన్నారు.

## అమెజాన్ మినీటీవీ హస్టర్స్ - జుగాడ్ కా ఖేల్ ట్రైలర్




విశాల్ వశిష్ట, సమీర్ కొచ్చర్, మహర్షి దవే, అంజలి బరోట్, అనురాగ్ అరోరా ప్రధాన తారాగణంగా రెయిన్ షైన్ ఎంటర్ టైన్ మెంట్ నిర్మించిన హస్టర్స్ - జుగాడ్ కా ఖేల్ 24 జనవరి 2024 నుండి అమెజాన్ షాపింగ్ యాప్, ప్లేస్టోర్, ఫైర్ టీవీలో అమెజాన్ మినీ టీవీలో ఎక్స్ క్లూజివ్ గా స్ట్రీమింగ్ అవుతుంది. ముంబై, జనవరి 19, 2024: అమెజాన్ మినీటీవీ-అమెజాన్ ఫ్రీ వీడియో స్ట్రీమింగ్ సర్వీస్, రాబోయే ఎంటర్‌ప్రైన్యూర్‌షిప్ డ్రామా ..... హస్టర్స్..... - జుగాడ్ కా ఖేల్ ట్రైలర్ ను విడుదల చేసింది. 2010లో ముంబై చూసిన స్టార్టప్ బూమ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సిరీస్ సంజయ్ అనే మధ్యతరగతి కుర్రాడు తన ఔత్సాహిక మనస్తత్వం, దృఢ సంకల్పంతో స్టార్టప్ ప్రపంచాన్ని జయించిన స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని వివరిస్తుంది. యదార్ధ కథల స్ఫూర్తితో సాగే ఈ సిరీస్ లో కష్టాలు, అపజయాలు, అభిరుచి, గెలుపోటములు ఉంటాయి. విశాల్ వశిష్ట, మహర్షి దవే, అనురాగ్ అరోరా, సమీర్ కొచ్చర్, అంజలి బరోట్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం హస్టర్స్ జుగాడ్ కా ఖేల్'. చుట్టూ ఉన్న ఉత్సాహాన్ని పెంచడానికి, స్ట్రీమింగ్ సర్వీస్ ఈ రోజు వారి సిరీస్ యొక్క ట్రైలర్ ను విడుదల చేసింది.

ఇది అవరోధాలతో నిండిన వ్యవస్థకు వ్యతిరేకంగా సంజయ్ యొక్క పోరాటం యొక్క దృశ్యాన్ని అందిస్తుంది. చివరికి అతని సృజనాత్మక, సంప్రదాయేతర విధానం అతన్ని విజయ మెట్లు ఎక్కడానికి సహాయపడింది. ప్రేక్షకులను రోలర్ కోస్టర్ రైడ్ కు తీసుకెళ్తూ, తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును క్రియేట్ చేసుకోవడానికి ఎలా పనిచేస్తాడో, తన కెరీర్ గ్రాఫ్ ను ఎలివేట్ చేస్తాడో ఈ ట్రైలర్ చూపిస్తుంది. ఈ సిరీస్ యొక్క బలమైన కథాంశం సంజయ్ యొక్క వ్యవస్థాపక ప్రయాణాన్ని వివరిస్తూ నేటి ప్రపంచంలో స్వతంత్రత యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

## అయోధ్య శ్రీరామ మందిరానికి అద్భుతమైన హావెల్స్ ఇండోర్ లైటింగ్



ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి కాంప్లెక్స్‌లో శ్రీరామ మందిరాన్ని వెలిగించే చారిత్రాత్మక ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసినట్లు హవెల్స్ సగర్వంగా ప్రకటించారు. అసాధారణమైన లైటింగ్ సొల్యూషన్స్ ద్వారా శ్రీరామ మందిర వైభవాన్ని సుసంపన్నం చేసినందుకు హావెల్స్ చాలా గర్వంగా ఉంది. నాణ్యత, సృజనాత్మకత పట్ల కంపెనీ యొక్క అచంచలమైన నిబద్ధత ఆలయాన్ని ప్రకాశవంతం చేయడమే కాకుండా భక్తులు, సందర్శకులకు దివ్య వాతావరణాన్ని రూపొందించింది. ఈ పవిత్ర ఆలయం యొక్క సౌందర్య ఆకర్షణ, ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడానికి అత్యాధునిక లైటింగ్ అంశాల సరఫరా, వ్యవస్థాపన, పరీక్ష, కమిషనింగ్‌తో సహా శ్రీ రామ మందిర ప్రాజెక్ట యొక్క ఖచ్చితమైన బాధ్యతను హావెల్స్ తీసుకున్నాడు. ఈ సందర్భంగా హావెల్స్ ఇండియా అధ్యక్షుడు పరాగ్ భట్నాగర్ మాట్లాడుతూ ఈ పవిత్ర ప్రదేశం యొక్క కాలాతీత వారసత్వానికి దోహదం చేస్తూ శ్రీ రామ మందిరాన్ని వెలిగించే బాధ్యతను అప్పగించడం మాకు గౌరవంగా భావిస్తున్నాము. ఆలయ ద్వారాలు భక్తులకు, సందర్శకులకు తెరుచుకున్నందున, మా లైటింగ్ సొల్యూషన్స్ పరిసరాల దృశ్య వైభవాన్ని పెంచడమే కాకుండా మొత్తం అనుభవానికి దైవత్వ స్పర్శను జోడించాయని తెలుసుకోవడానికి మేము గర్వపడుతున్నాము. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. అయోధ్య యొక్క గొప్ప సాంస్కృతిక నిర్మాణంలో భాగం కావడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సృజనాత్మకత, సాంస్కృతిక వారసత్వం యొక్క సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడానికి హావెల్స్ అంకితమై ఉంది. ఆలయం మధ్యలో ప్రధాన అభయారణ్యం అయిన గర్భ గృహం ఉంది. ప్రత్యేకమైన నిర్మాణాన్ని పెంచే విభిన్న లైటింగ్ ప్రభావాలను తీర్చడానికి, హావెల్స్ ద్వారా అనుకూలీకరించబడిన తగిన లైటింగ్ ఉత్పత్తులు ఈ దీపాలు ఈ పవిత్ర ఆలయం యొక్క గర్భ గృహం లోపల సంక్లిష్టమైన పాలరాతి నిర్మాణ శిల్పాలను సున్నితంగా పెంచుతాయి. కస్టమైజ్డ్ ఫామ్ ఫ్యాక్టర్స్, ఆప్టిక్స్, మెటీరియల్స్, ఎక్స్ క్లూజివ్ ఫినిషింగ్స్‌తో ఆర్కిటెక్చర్‌ను మరింత పకడ్బందీగా డిజైన్ చేశారు.

## మరి రెండు ఎల్‌జి హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీలు



దేశం జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, ఎల్జి ఎలక్ట్రానిక్స్ చెప్పుకోదగ్గ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రాజెక్ట్ అయిన ఎల్‌జి హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ మన దేశ యువతకు ఆశాజ్యోతిగా నిలుస్తోంది. నవంబర్ 2022లో ప్రారంభమైనప్పటి నుండి, ఈ చొరవ సమగ్ర సాంకేతిక విద్య ద్వారా తదుపరి తరానికి సాధికారత కల్పించడంలో గణనీయమైన పురోగతిని సాధిస్తోంది. ఎల్‌జి మొదటి హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీని ఓఖ్లా ఢిల్లీలోని ఎన్ఎస్ఐసి క్యాంపస్లో ప్రారంభించారు, ఇది ఎలక్ట్రానిక్స్ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం కీలకమైన అవసరాన్ని పరిష్కరించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్) ఎల్‌జి హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీకి లొకేషన్ పార్ట్‌నర్. నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక బాధ్యత పట్లతన నిబద్ధతను నొక్కిచెప్పేలా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి నారాయణ్ రాణేతో అవగాహన ఒప్పందం సంతకం చేయడంతో ప్రాజెక్ట్ పునాది వేయబడింది.

ఈ సంవత్సరం ఎల్‌జి హైదరాబాద్, చెన్నైలలో స్కిల్ అకాడమీలను ప్రారంభించింది, విభిన్న ప్రాంతాలలో యువత సాధికారతకు నిబద్ధతను బలోపేతం చేసింది. పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న డిమాండ్లకు అనుగుణంగా వినియోగదారుల మన్నికైన మరమ్మతు, సేవకు సంబంధించిన కోర్సులపై అకాడమీ దృష్టి సారిస్తుంది.

## బెనిఫిట్ ఎన్‌హాన్సర్‌తో ఐసిఐసిఐ ప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్




హైదరాబాద్ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఐసిఐసిఐ ప్రు గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీని బెనిఫిట్ ఎన్‌హాన్సర్‌తో విడుదల చేసింది, ఇది మొదటి యాన్యుటీ ప్లాన్, వినియోగదారులకు పాలసీ కొనుగోలు తేదీ నుండి ఏ సమయంలోనైనా చెల్లించిన ప్రీమియంలను 100% వాపసు పొందే అవకాశాన్ని అందిస్తుంది.

ఈ ఉత్పత్తి రిటైర్మెంట్ ప్లానింగ్‌లో కస్టమర్ల భయాందోళనలను పరిష్కరించే లక్షణాలతో లోడ్ చేయబడింది. కస్టమర్లు సింగిల్ లైఫ్ ఆప్షన్ వంటి యాన్యుటీ ఆప్షన్ల శ్రేణి నుండి ఎంచుకోవచ్చు, దీనిలో వారు జీవించి ఉన్నంత కాలం ఆదాయం చెల్లించబడుతుంది లేదా సెకండరీ యాన్యుయిటెంట్‌గా పిలిచే ఉమ్మడి జీవిత ఎంపిక చేసుకోవచ్చు. ఇక్కడ ఒకరు మరణించిన తర్వాత, జీవిత భాగస్వామికి, బిడ్డకు, తల్లిదండ్రులు లేదా తోబుట్టువులుకు ఆదాయం చెల్లించబడుతుంది. ముఖ్యంగా, జాయింట్ లైఫ్ ఆప్షన్ మినహాయింపు ప్రీమియం ఎంపికతో వస్తుంది. ఈ ఫీచర్‌లో, కస్టమర్ దురదృష్టవశాత్తూ మరణిస్తే, అన్ని భవిష్యత్ ప్రీమియంలు మాఫీ చేయబడతాయి, సెకండరీ యాన్యుయిటెంట్ జీవితకాల హామీతో కూడిన సాధారణ ఆదాయాన్ని అందుకుంటారు.



## సోఫీ యాంటీ బాక్టీరియా శ్రేణి ఉత్పత్తుల ప్రచారకర్తగా సారా అలీ ఖాన్

ప్రముఖ స్త్రీల పరిశుభ్రత బ్రాండ్ సోఫీ యూనిఛార్మ్, ప్రముఖ బాలీవుడ్ సెలబ్రిటీ సారా అలీ ఖాన్ను తన బ్రాండ్ నూతన ప్రచారకర్తగా ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసింది. ఈ భాగస్వామ్యం తమ వేగవంతమైన జీవితాలలో విశ్వాసం, సౌకర్యం, ఆందోళన లేని సమయాన్ని జెన్ జెడ్ అమ్మాయిల ఆకాంక్షలతో ప్రతిధ్వనించే లక్ష్యంతో ఉంది. పరిశుభ్రత ఉత్పత్తుల విభాగంలో గ్లోబల్ లీడర్గా ఉన్న యూనిఛార్మ్ సోఫీ లాంగ్-అవర్ లీకేజ్ ప్రొటెక్షన్ లీకేజ్, స్మెల్ లేదా బాక్టీరియా ఆందోళన లేకుండా సారా ప్రతి రోజును జయిస్తుందని నిర్ధారిస్తుంది. యూనిఛార్మ్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ చౌదరి మాట్లాడుతూ, మా బ్రాండ్ ప్రచారకర్తగా సారా అలీ ఖాన్ను కలిగి ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. తమ కలలను సాకారం చేసుకునేందుకు ఏ విషయంలోనూ రాజీ పడని యువతులను మరింత శక్తివంతం చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము సోఫీకి బ్రాండ్ అంబాసిడర్గా సారా అలీ ఖాన్తో సహకారం అందించడం యూనిచార్మ్ అంకితభావాన్ని మరింత నొక్కిచెబుతోందన్నారు.

ఈ భాగస్వామ్యం గురించి సారా అలీ ఖాన్ తన ఉత్సాహాన్ని వివరిస్తూ, ప్రతి అడుగు ముఖ్యమైన ఈ ప్రపంచంలో, రాజీ లేకుండా జీవితాన్ని గడపాలని నేను విశ్వసిస్తాను. సోఫీ నా సుదీర్ఘంగా కొనసాగే షూట్లకు మద్దతు ఇస్తుంది. లీక్లను నివారిస్తూ, రోజంతా పరిశుభ్రతను నిర్ధారిస్తుంది. నేటి యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఉండే ఉత్పత్తిని ఆమోదించడం పట్ల నేను గర్విస్తున్నాను అని తెలిపారు.

## మెయిడెన్ గ్లోబల్ మల్టీస్పెషల్టీ రోబోటిక్ సర్జరీ కాన్ఫరెన్స్



న్యూఢిల్లీ : భారతదేశంలో రోబోటిక్ సర్జరీలకు పెరుగుతున్న ప్రజాదరణ మధ్య, ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉంది. ఎస్ఎస్ ఇన్నోవేషన్స్, భారతదేశ మొట్టమొదటి, ఏకైక స్వదేశీ సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ఎస్ఎస్ఐమంత్ర 2-రోజుల గ్లోబల్‌ను నిర్వహించింది. మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ కాన్ఫరెన్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 150+ ప్రపంచ ప్రఖ్యాత వైద్యులు ఒకే వేదికపై కలిసి రోబోటిక్ సర్జరీ యొక్క భవిష్యత్తు ప్రకృతి దృశ్యం, శస్త్రచికిత్సలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ఏకీకరణ, స్థిరమైన టెలి-సర్జరీని కొనసాగించడం గురించి చర్చించారు. 2-రోజుల ఈవెంట్ యొక్క ముఖ్యాంశం ఎస్ఎస్ఐ మంత్రంతో ప్రఖ్యాత రోబోటిక్ సర్జన్లు నిర్వహించే లైవ్ సర్జరీలు, ఇది కార్డియాక్ సర్జరీతో సహా వివిధ సర్జికల్ స్పెషాలిటీలలో సిస్టమ్ యొక్క ఆచరణాత్మక అనువర్తనాలను ప్రదర్శిస్తుంది, హాజరైన వారికి నిజ-సమయ అంతర్దృష్టులు, విలువైన అభ్యాస అనుభవాలను అందిస్తుంది.

## రూ. 99 ధరకే గోద్రెజ్ ఫ్యాబ్ లిక్విడ్ డిటర్జెంట్




ప్రముఖ వర్ధమాన మార్కెట్ల సంస్థ గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (జీసీపీఎల్) గోద్రెజ్ ఫ్యాబ్‌ను విడుదల చేయటంతో భారతీయ లాండ్రీ కేర్ విభాగానికి సరికొత్త ఆకృతిని అందిస్తోంది. లాండ్రీ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి ఈ ఉత్పత్తి ఇక్కడ అధిక-పనితీరు గల ద్రవ డిటర్జెంట్. దక్షిణ భారతదేశంలో ప్రత్యేకంగా దీనిని ఆవిష్కరించారు, గోద్రెజ్ ఫ్యాబ్ ఒక లీటర్ బాటిల్కు రూ 99 ఆకర్షణీయమైన ధర వద్ద అందుబాటులో ఉంది, తద్వారా మార్కెట్లోని ఇతర లిక్విడ్ డిటర్జెంట్లతో పోలిస్తే దాదాపు సగం ధరకే మంచి నాణ్యమైన ఉత్పత్తిని అందిస్తోంది. అదనంగా, అనుకూలమైన 100 ఎమ్ఎల్ సాచెట్ కేవలం రూ. 10 వద్ద అందుబాటులో ఉంది, ఇది పోటీ లిక్విడ్ డిటర్జెంట్ల కంటే రెట్టింపు పరిమాణాన్ని అందిస్తుంది. బకెట్ వాష్ లేదా మెషిన్ వాషింగ్ని ఎంచుకునే వినియోగదారుల కోసం, గోద్రెజ్ ఫ్యాబ్ లాండ్రీ చేసే పనిని సులభతరం చేస్తుంది, దీనిని సంతోషకరమైన అనుభవంగా మారుస్తుంది.

## సిమెన్స్ బ్రాండ్‌ను ఆవిష్కరించిన బిఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్




ప్రీమియం గృహోపకరణాల విభాగంలో నూతన ఆవిష్కరణలు, పురోగతిని తెలియజేస్తూ సిమెన్స్ గృహోపకరణాల యొక్క వ్యూహాత్మక రీబ్రాండింగ్‌ను ప్రకటించడానికి బిఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ సంతోషిస్తోంది.

రిఫ్రెష్ చేయబడిన సిమెన్స్ బ్రాండ్ గుర్తింపు బెంగళూరులో ఆవిష్కరించబడింది, బ్రాండ్ యొక్క భవిష్యత్తు ఉత్పత్తులు దాని అంతర్నిర్మిత శ్రేణి, సామర్థ్యాల కోసం ప్రారంభించినప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఇష్టమైనవి. ఆవిష్కరణ, నాణ్యత, సుస్థిరత పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధత, సాంకేతికంగా అభివృద్ధి చెందిన, సౌందర్యపరంగా ఆహ్లాదకరమైన గృహోపకరణాలను ఎక్కువగా కోరుతున్న భారతీయ వినియోగదారుల యొక్క వివేచనాత్మక ప్రాధాన్యతలతో బాగా సరిపోయింది.

# భారత్-మాల్దీవుల వివాదం వేళ..

### ఇరు దేశాల విదేశాంగ మంత్రుల భేటీ జరిగింది

న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ, లక్షద్వీప్పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరు దేశాల విదేశాంగమంత్రుల భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ద్వైపాక్షిక సంబంధాలపై వీరు లోతుగా చర్చించారు. వీటి వివరాలను తమ ఎక్స్ ఖాతాల్లో వెల్లడించారు.
ఉగాండా రాజధాని కంపాలాలో అలీనోద్యమ సదస్సు సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. మాల్దీవుల మంత్రి మూసా జమీర్తో భేటీ అయ్యారు. మా మధ్య ఇరుదేశాల సంబంధాలపై లోతుగా చర్చ జరిగింది. భారత సైనికుల ఉపసంహరణపై జరుగుతోన్న ఉన్నతస్థాయి భేటీల విషయంలో మా అభిప్రాయాలను పంచుకున్నాం. మాల్దీవుల్లో అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి ఉన్న మార్గాలపై చర్చించాం అని జైశంకర్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉన్నట్లు మాల్దీవుల మంత్రి తెలిపారు. ఇటీవల ముగ్గురు మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పరిణామాల మధ్యే తమ దేశంలో ఉన్న భారత దళాలను మార్చి 15లోగా ఉపసంహరించుకోవాలని మాలే కోరిన సంగతి తెలిసిందే. అక్కడ 88 మంది భారత్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.



# సుప్రీంలో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

- రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంపై స్టే
- రామానాయుడు స్టూడియోకు 35 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం
- లేఔట్‌గా మార్చి అమ్ముకునేందుకు అనుమతించిన వైసీపీ ప్రభుత్వం
- సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



విశాఖపట్నం... విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆ భూములను లేఔట్ గా మార్చి అమ్మడంపై స్టే విధించింది. 2003 సెప్టెంబర్ 13న అప్పటి ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్న అవసరాలు మినహా ఇతర కార్యకలాపాలకు ఆ భూములు వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నోటీసులపై మార్చి 11లోవు స్పందించాలని ఆదేశించింది. వివాదం విషయంలోని వెళ్తే... రామానాయుడు స్టూడియోకు సినీ అవసరాల కోసం 2003లో అప్పటి ప్రభుత్వం విశాఖలో 35 ఎకరాల భూమిని కేటాయించింది. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోస్టల్ నిబంధనలకు విరుద్ధంగా లేఔట్ గా మార్చి ఇతర కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు అనుమతించింది. ఈ వ్యవహారాన్ని విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టులో సవాల్ చేశారు. పిటిషన్ ను హైకోర్టు కొట్టివేయడంతో... ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణను జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ అభయ్ ఎస్ ఓఖాల ధర్మాసనం చేపట్టింది. రామానాయుడు స్టూడియోకి భూమిని ఎందుకు కేటాయించారు? ఇప్పుడు వేరే కార్యకలాపాలు చేపట్టారా? అని పిటిషనర్ తరవు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. సినీ స్టూడియో నిర్మాణానికి భూమిని కేటాయించారని.. దానికి అనుగుణంగా స్టూడియో నిర్మాణం చేపట్టకుండా... లేఔట్ వేసి అమ్మకాలకు సిద్ధం చేశారని కోర్టుకు న్యాయవాది తెలిపారు. దీంతో స్టే విధించిన కోర్టు ప్రభుత్వం, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.
వాస్తవానికి స్టూడియోకు ఇచ్చిన స్థలంలో లేఔట్ వేసి ఇళ్లను నిర్మించడం చట్ట విరుద్ధం. అయితే దీనికి జిల్లా కలెక్టర్ కూడా ఎన్ఓసీ ఇవ్వడం గమనార్హం. దగ్గుబాటి సురేశ్ బాబు పేరు మీదనే లేఔట్ వేశారు. అయితే, దీని వెనుక వైసీపీ ప్రభుత్వ పెద్దల బెదిరింపులు ఉన్నాయని... తెరవెనుక వ్యవహారం నడువుతున్నది వైసీపీ పెద్దలే అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# మణిపూర్‌లో మళ్లీ హింస

- కాల్పుల్లో ఐదుగురు మృతి
- మహిళల నిరసన ర్యాలీ
- పరిస్థితిని అదుపు చేసేందుకు భద్రతా దళాలు ప్రయత్నం



మణిపూర్ : మణిపూర్లో సాయుధ మూకలు మరోసారి రెచ్చిపోయాయి. బిష్ణుపూర్ జిల్లాలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న నలుగురు వ్యక్తులను తుపాకులతో దారుణంగా కాల్చిచంపారు దుండగులు. నింగ్తౌఖోంగ్ ఖా ఖునౌ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతి చెందిన వారిలో తండ్రీ కొడుకులు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికంగా ఉన్న ఓ కొండ ప్రాంతం నుంచి వచ్చిన ఐదారుగురు దుండగులు వ్యవసాయ కూలీలను బంధించి పాయింట్ బ్లాంక్ రేంజ్లో కాల్చినట్లు వెల్లడించారు. అనంతరం అక్కడి నుంచి తిరిగి అడవుల్లోకి పారిపోయారని చెప్పారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరో ఘటనలో సాయుధ మూకలు జరిపిన కాల్పుల్లో ఓ గ్రామ వాలంటీర్ కూడా మరణించినట్లు పోలీసులు తెలిపారు. కంగ్పోక్పీ జిల్లాలో రెండు వైరి వర్గాల మధ్య ఘర్షణ తలెత్తి కాల్పులకు దారి తీసినట్లు పోలీసులు వెల్లడించారు. కొండ ప్రాంతాలకు చెందిన మిలిటెంట్లు కంగ్పుప్ గ్రామంపై దాడికి దిగారని చెప్పారు. దీంతో గ్రామస్థులు సైతం ప్రతిదాడులు చేశారని చెప్పారు. నిరసన ర్యాలీ
వాలంటీర్ మరణం తర్వాత ఇంఫాల్లో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. కేంద్ర, రాష్ట్ర బలగాల సమన్వయం కోసం ఏర్పాటు చేసిన యూనిఫైడ్ కమాండ్ ఛైర్మన్ కుల్దీప్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎం నివాసం, రాజ్భవన్ వరకు మహిళలు ర్యాలీగా వెళ్లారు. రాజ్భవన్కు 300 మీటర్ల దూరంలో మహిళలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా– ఘర్షణ తలెత్తింది. దీంతో టియర్ గ్యాస్ ప్రయోగించినట్లు పోలీసులు తెలిపారు. ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఫాయెంగ్, కదంగ్బంద్, కౌట్రక్ ప్రాంతాలతో పాటు ఇంఫాల్ ఈస్ట్, కంగ్పోక్పీ, బిష్ణుపూర్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో తెగల మధ్య కాల్పులు జరిగాయని చెప్పారు. భద్రతా దళాలు రంగంలోకి దిగి పరిస్థితిని అదువు చేసేందుకు ప్రయత్నించాయని చెప్పారు. బుధవారం నుంచి ఇప్పటి వరకు మణిపూర్లో జరిగిన వేర్వేరు ఘటనల్లో ఇద్దరు పోలీసు కమాండోలతో సహా మొత్తం ఏడుగురు హత్యకు గురయ్యారు. మోరే జిల్లాలో ఇద్దరు పోలీసులను హత్య చేసిన ఘటనల్లో మయన్మార్ మిలిటెంట్ల హస్తం ఉన్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ కేసుల విచారణ ఎందుకు ఆలస్యం?

- జగన్ అక్రమాస్తుల కేసుల విచారణల వాయిదాలపై స్పందించిన సుప్రీం
- తాము బాధ్యులం కాదన్న సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్
- దర్యాప్తు సంస్థకు సంబంధం లేకపోతే ఎవరికి ఉంటుందన్న ధర్మాసనం
- హైకోర్టు సుమోటోగా ఆదేశాలున్నందున 3 నెలల గడువు కోరిన జగన్ న్యాయవాదులు
- సమయం ఇచ్చి ఉపయోగం ఏంటి? ఫలితం ఎక్కడా కనిపించడం లేదన్న ధర్మాసనం



న్యూఢిల్లీ... జగన్ ఆస్తుల కేసు విచారణ ఎందుకు ఆలస్యంపై దాఖలైన పిటిషన్ పై సుప్రీంలో విచారణ జరిగింది. జగన్ బెయిల్ రద్దు, జగన్ కేసుల విచారణ తెలుగు రాష్ట్రాల నుంచి బదిలీ చేయాలని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణం రాజు దాఖలు చేశారు. రెండు వేరువేరు పిటీషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ విచారణ లో భాగంగా జగన్ ఆస్తుల కేసు విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. తాము బాధ్యులం కాదని సీబీఐ తరవున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలపగా.. ఎవరు బాధ్యత వహిస్తారని తుషార్ మెహతాను సుప్రీంకోర్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం ప్రశ్నించింది. లోయర్ కోర్టులో వాయిదాలతో తమకు సంబంధం లేదని సీబీఐ తరవు న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.
దర్యాప్తు సంస్థకు సంబంధం లేకపోతే ఎవరికి ఉంటుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. జగన్ తరవు న్యాయవాదులు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులపై దాఖలైన పిటిషన్లను త్వరితగతిన విచారించాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ప్రస్తావించారు. అందుకని పిటిషన్ పై విచారణ ముగించాలని జగన్ తరవు న్యాయవాదులు కోర్టును కోరారు. తాము ఈ పిటిషన్ లపై విచారణ ముగించడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు సుమోటోగా ఆదేశాలు ఇచ్చినందున మూడు నెలల గడువు ఇవ్వాలని, ఆ తరువాత పరిశీలన జరపాలని జగన్ తరవు న్యాయవాదులు కోరారు. సమయం ఇచ్చి ఉపయోగం ఏంటి? ఫలితం ఎక్కడా కనిపించడం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇన్నిసార్లు వాయిదాలు పడటం, ఇంతకాలయాపన జరగడం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. రాజకీయ దురుద్దేశంతో పిటిషన్ ను పిటిషనర్ ఇక్కడ దాఖలు చేశారని జగన్ తరవు న్యాయవాది నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ నుంచి తనపై చర్యలు తీసుకున్నారని, గత మూడేళ్లుగా పార్టీ కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని పిటిషనర్ పై నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. రఘురామ రాజుపై అనర్హత పిటిషన్ దాఖలు చేసినందునే ఇక్కడ ఈ పిటిషన్లు దాఖలు చేశారని అన్నారు. అయితే, జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ.. తాము రాజకీయ వ్యవహారాలను పరిశీలించడం లేదు.. కేవలం న్యాయపరమైన అంశాలనే పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు. విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందనేది ఇక్కడ ప్రధాన అంశం. ఇంతకాలం నుంచి ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ అన్నా పరిష్కరించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణను ఏప్రిల్ తొలిభాగంలో చేపట్టనున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ప్రకటించింది.

# కుల గణనతోటే సామాజిక న్యాయం


### జాతీయ ఓబీసీ సంఘం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా ఓ బి సి స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కులగణనపై జాతీయస్థాయి లో రెండు రోజుల సదస్సు జరుగుతుంది. ఈ సదస్సు మొదటి రోజున భారత్ జూడో అభియాన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ యుగేందర్ యాదవ్, ద్రవిడ కజగం ప్రెసిడెంట్ డాక్టర్ కే వీరమణి, కేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఈ వెంకటేష్, ఏఓబిసిఎస్ఏ జాతీయ సలహాదారులు, డాక్టర్ హరి ఇప్పనపల్లి, ఆల్ ఇండియా ఓబిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి జి కరుణానిధి, జాతీయ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ, డాక్టర్ లక్ష్మణ్ యాదవ్ ఆర్జెడి జాతీయ మీడియా ప్రతినిధి ప్రియాంక భారతి పాల్గొన్నారు. కుల గణన సామాజిక న్యాయానికి దారితీస్తుందని కుల వివక్ష లేకుండా చేస్తుందని వీరమణి గారు తెలియజేశారు. కులగణన కేవలం రిజర్వేషన్ పెంచడానికి కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మరియు సాంఘిక ఆర్థిక విద్య పరంగా కులాల్లో ఉన్న వ్యత్యాసాలని రూపుమాపడానికి ఒక ఆయుధం లెక్క పనిచేస్తుందని ప్రొత్సహింద్ర యాదవ్ గారు తెలియజేశారు. ప్రైవేట్ రంగంలో కూడా వైవిధ్యాన్ని ప్రోత్సహించాలని, సమీకృత అంశాల మీద పనిచేస్తున్న కంపెనీలకు రాయితీలు మరియు కాంట్రాక్టులు ఇవ్వాలని తెలియజేశారు. గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా అన్ని వర్గాల కు తగు విధంగా రిజర్వేషన్లు పెంచి వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆళ్ల రామకృష్ణ తెలంగాణ గవర్నమెంట్ ను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కులగణన చేస్తామన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలను స్వాగతించి , రాష్ట్రం కులగణన చేయాలని డిమాండ్ చేస్తూ , అటువంటి పార్టీలకు బడుగు వర్గాలు మద్దతు తెలువుతామని ఈ సదస్సులో తెలియజేశారు. ఈ సమావేశం జాతీయ అధ్యక్షుడు జి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి ఎన్ సాయి కిరణ్, రాష్ట్ర కార్యదర్శి కొండల్, శివ యాదవ్, మురళి యాదవ్, మరియు ప్రవీణ్ పాల్గొన్నారు.

# కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణాకు అన్యాయం


- రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. నెలలోగా ఉమ్మడి ప్రాజెక్టులు కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు పరిధిలోకి వెళతాయనే వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. లేదంటే భవిష్యత్ తరాలు ఇబ్బంది పడాల్సి వస్తోందని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ ఉద్యమం చేసిందే నీళ్ల కోసం అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. కేఆర్ఎంబీకి సంబంధించి గతంలో తమపై కూడా ఒత్తిడి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. 264 మెగా వాట్స్ విద్యుత్ శ్రీశైలంలో ఉత్పత్తి చేసి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని తాము కోరామని వివరించారు. ఆ సూచనలు పాటించకుంటే ప్రాజెక్టులు విలీనం చేయమని తేల్చి చెప్పామని వివరించారు. కేఎంఆర్‌బీకీ ప్రాజెక్టులు అప్పగిస్తే రాష్ట్రానికి భారీ నష్టం జరుగుతుందని హరీశ్ రావు అంటున్నారు. హైడల్ పవర్ జనరేషన్‌లో స్వయం ప్రతిపత్తిని కోల్పోతామని వివరించారు. సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు తాగునీటి సమస్య ఏర్పడుతుందని వివరించారు. పాలమూరు రంగారెడ్డి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల కోసం అడగాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ గతంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఏడు మండలాలు ఏపీలో కలిపి సీలేరు ప్రాజెక్టును పక్క రాష్ట్రానికి అప్పగించారని ధ్వజమెత్తారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టాయని విరుచుకుపడ్డారు. పోతిరెడ్డిపాడు ద్వారా గోదావరి డెల్టాకు నీటిని తరలిస్తే సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. ప్రాజెక్టులు చేతిలోకి వెళ్లకుండా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. కాళేశ్వరంలో మేడిగడ్డ నుంచి ఇప్పుడు కూడా నీరు తెచ్చుకోవచ్చని హరీశ్ రావు సూచించారు. గోదావరిలో 5 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని వివరించారు. ఆ నీటిని లిఫ్ట్ చేసి రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. కాళేశ్వరం పంప్ హౌజుల్లో మోటార్లను ఆన్ అండ్ ఆఫ్ సిస్టంలో నడువుతున్నారని తెలిపారు. దీని వల్ల మోటార్లు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. నిపుణుల సలహాలు తీసుకుని మోటార్లు నడపాలని సూచించారు. రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్ట్ తీసుకొస్తామని ఢిల్లీ వెళ్లి, ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

# అయోధ్య రాముడి కోసం మోదీ ఉపవాసం

- కొబ్బరి నీళ్లు సేవిస్తూ, నేలపై నిద్రిస్తూ కఠోర దీక్ష
- 11 రోజుల దీక్ష చేస్తున్న ప్రధాని



అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 11 రోజుల పాటు దీక్ష చేస్తున్నారు. ఆ దీక్షలో భాగంగా ఉపవాసం చేస్తున్న మోదీ కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తాగుతున్నారని, నేలపై దుప్పటి కప్పుకుని నిద్రిస్తున్నారని సమాచారం. అంతే కాకుండా మోదీ 'గోపూజ' కూడా చేస్తున్నారని, గోవులకు ఆహారం ఇవ్వడం, అన్నదానం వంటి పలు రకాల కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. రామభక్తుడైన మోదీ గత కొన్ని రోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లోని దేవాలయాలను సందర్శిస్తున్నారు. అందులో భాగంగా మహారాష్ట్ర నాసిక్లోని రామ్కుండ్ శ్రీకాల రామ దేవాలయం, ఆంధ్రప్రదేశ్ లేపాక్షిలోని వీరభద్ర ఆలయం, కేరళలోని గురువాయుర్ ఆలయం, త్రిప్రయార్ శ్రీ రామస్వామి దేవాలయాలను దర్శించుకున్నారు. మరో రెండు రోజుల పాటు (జనవరి 20, 21) తమిళనాడులోని మరిన్ని ఆలయాలను ప్రధాని మోదీ సందర్శించనున్నారు. అయితే మోదీ సందర్శించే ఆలయాలకు శ్రీరాముడితో సంబంధం ఉందని తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలను సందర్శించడం, వివిధ భాషల్లో రామాయణం వినడం, భజనల్లో పాల్గొనడం చాలా ముఖ్యమైనదని, దాని ప్రభావం సాధారణ ప్రజలకు అర్థం కాదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' అనే ఆయన విజన్కు అనుగుణంగా భారతీయ సామాజిక- సాంస్కృతిక భావనను బలోపేతం చేయాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నాయి. అందులో భాగంగానే దేవాలయాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారని, తాను చెప్పింది ఆచరించి ప్రేరణగా నిలవడానికి నాసిక్లోని శ్రీ కాలరామ ఆలయాన్ని మోదీ స్వయంగా శుభ్రం చేశారని చెప్పాయి. 'మోదీ ఇచ్చిన పిలువు మేరకు లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా ఆలయాలను శుభ్రపరిచారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెలెబ్రిటీల నుంచి సామాన్యుల వరకు, ప్రతి ఒక్కరు మోదీ పిలువునకు స్పందించారు. అందుకే ఆ కార్యక్రమం సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది.' అని ఓ అధికారి తెలిపారు.

# దూకుడు పెంచిన కిమ్

- సముద్ర గర్భ డ్రోన్‌తో అణ్వాయుధ వ్యవస్థ పరీక్ష
- కొరియా ద్వీపకల్పంలో మరోసారి ఉద్రిక్త వాతావరణం
- అణ్వాయుధ డ్రోన్ దాడి సామర్థ్యాన్ని పరీక్షించిన ఉత్తర కొరియా




సియోల్: క్షిపణి ప్రయోగాలతో తరచూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న ఉత్తరకొరియా తాజాగా మరో కీలక ఆయుధ వ్యవస్థను పరీక్షించింది. సముద్రగర్భ డ్రోన్ అణుదాడి సామర్థ్యాన్ని తెలుసుకొనేందుకు వీటిని నిర్వహించింది. దక్షిణ కొరియా, అమెరికా, జపాన్ సంయుక్తంగా చేపట్టిన నౌకాదళ విన్యాసాలకు ప్రతిచర్యగా కిమ్ సర్కారు ఈ ప్రయోగం చేపట్టింది. దీంతో కొరియా ద్వీపకల్పంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ దేశ తూర్పు తీర జలాల్లో శుక్రవారం తెల్లవారుజామున ఈ పరీక్షలు చేసినట్లు ఉత్తర కొరియా మిలిటరీ వెల్లడించింది. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అండర్వాటర్ డ్రోన్ను పరీక్షించాం. ఇది నీటి అడుగున శత్రువుల కదలికలను పసిగట్టి దాడిచేస్తుంది. అమెరికా, దాని మిత్రదేశాల నౌకాదళ విన్యాసాలను అడ్డుకోవడానికి మేము ఇలానే స్పందిస్తాం అని కిమ్ సైన్యం ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా.. ఉత్తర కొరియా గతంలో కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన సముద్రగర్భ డ్రోన్లను పరీక్షించింది. హెయిల్ -5-23 పేరుతో గతేడాది మార్చి నుంచి వీటిని నిర్వహిస్తోంది. ప్రత్యర్థుల నౌకలు, ఓడరేవులే లక్ష్యంగా డిజైన్ చేసిన ఈ డ్రోన్లను తీరం నుంచైనా ప్రయోగించవచ్చని తెలుస్తోంది. ఇవి ఎలా పనిచేస్తాయన్నది కచ్చితంగా తెలియరానప్పటికీ.. ఉత్తరకొరియా న్యూక్లియర్ బాలిస్టిక్ క్షిపణుల కంటే తక్కువ సామర్థ్యం కలిగినవేనని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోన్ ఉంగ్ ఆయుధ ప్రయోగాలతో కొరియా ద్వీపకల్పంలో ఇటీవల కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల ఆయన చేసిన ప్రకటన వీటిని మరింత తీవ్రం చేసింది. ఉభయ కొరియాల మధ్య పునరేకీకరణ అసాధ్యమని చెప్పిన కిమ్.. సరిహద్దుల్లో సూది మొనంత స్థలం ఆక్రమించినా దక్షిణ కొరియా యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# 22న సెలవు దినంగా ప్రకటించాలి : బండి




తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు దేవుడి అక్షింతల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు. అక్షింతల్లో రకాలు వుండవని, రేషన్ బియ్యం అని వక్రీకరించడం తగదని హితవుపలికారు. దైవ కార్యాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కోరితే బాసుమతి బియ్యం పంపుతామని బండి సంజయ్ అన్నారు.

# తెలంగాణపై బీజేపీ ఫోకస్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంపై భారతీయ జనతా పార్టీ దృష్టిసారించింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని అనుకుంటోంది. ఈ నెల 28వ తేదీన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ రాష్ట్ర పర్యటన ఖరారయ్యింది. ఒకే రోజు మూడు జిల్లాల్లో అమిత్ షా సుడిగాలి పర్యటన చేయనున్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కార్యకర్తలతో అమిత్ షా సమావేశం అవుతారు. బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి శ్రేణులతో చర్చిస్తారు. అక్కడి నుంచి నేరుగా మహబూబ్ నగర్ వెళతారు. అక్కడ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీలతో అమిత్ షా సమావేశం అవుతారు. అటు నుంచి హైదరాబాద్ వస్తారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులతో అమిత్ షా సమావేశం అవుతారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ సీట్ల సంఖ్యను పెంచుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఇప్పటికే పార్టీలో చాలా మార్పులు చేపట్టింది. 12 జిల్లా అధ్యక్షులను ఛేంజ్ చేసింది. బీజేపీ మోర్చా అధ్యక్షులను కూడా మార్చింది. కొత్తగా ఆరుగురిని నియమించింది. అధ్యక్షుల మార్పు, మోర్చా అధ్యక్షులను మార్చి.. పార్టీ బలోపేతంపై దృష్టిసారించింది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ వీలైనన్నీ ఎక్కువ సీట్లు గెలవాలని భావిస్తోంది. ఆ దిశగా అడుగులు వేస్తోంది.

# దేశ చరిత్రగా నిలిచిన సీఎం జగన్ సంక్షేమ సాహసం



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : దేశ చరిత్రలో ఎప్పుడూ, ఎక్కడా జర గని విధంగా ఆంధ్రప్రదేశ్ లో అక్కచెల్లెమ్మలకు ఏకంగా 31.19 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ సరికొత్త చరిత్ర సృాఎష్టించారని, ఇది చరిత్ర ఎరుగని సాహసమని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ఆయన పలు అంశాలపై తనదైన శైలిలో స్పం దించారు. మొత్తం 31.19 లక్షల ఇళ్ల పట్టాల్లో 22.25 లక్షల గృాఎహ నిర్మాణాలు జరిగి నట్లు తెలిపారు. ఇంటి స్థలం, ఇల్లు రూపంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.20 లక్షల వరకు విలువైన ఆస్తిని అందిం చారని అన్నారు. నవరత్నాలు పథకం కింద పేదలందరికీ ఇళ్లు అందించడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్ల లబ్దిదారులు మిక్కిలి కృాఎతజ్ఞతా భావం తో ఉన్నారని తెలిపారు. సామాజిక న్యాయానికి చిహ్నంగా అంబేద్కర్ విగ్రహం : విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అద్భుతమైన విగ్రహం సామాజిక న్యాయానికి చిహ్నంగా విరాజిల్లుతుందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ విగ్రహం ఆయన వారసత్వాన్ని, అతని స్ఫూర్తిదాయకమైన ఆదర్శాలను అనుసరిస్తున్న జగన్ ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన బాటలో సీఎం జగన్ కొనసాగిస్తున్న పాలన ఫలితంగా దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్య, ఆర్థిక, రాజకీయ సాధికారతతో రాణిస్తున్నారని అన్నారు. దేశంలోనే అద్భుత కళాఖండంగా రూపొందించిన సామాజిక న్యాయ మహా శిల్పం (అంబేద్కర్ భారీ విగ్రహం) సీఎం జగన్ శుక్రవారం ఆవిష్కరించి జాతికి అంకితం చేశారని అన్నారు.



## అంబేద్కర్ గురించి ఇంత చేసిన సీఎం దేశంలో లేరు

### హోమ్ శాఖా మంత్రి తానేటి వనిత

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అంబేద్కర్ గురించి ఇంత చేసిన సీఎం దేశంలో లేరని హోంశాఖా మంత్రి తానేటి వనిత అన్నారు. ఈ రోజు స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఆవిష్కరణ జరుగుతుంది. ప్రపంచంలోనే అతి ఎత్తన మహా శిల్పాన్ని రూపొందించడం..ఇందులో తనకు అవకాశం కల్పించిన సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, పోరాటాల గురించి మనం చరిత్ర పుస్తకాల్లో చదివామని, కానీ అవి అమలుచేసిన చరిత్ర మన సీఎందన్నారు. ఆయన సిద్దాంతాలు, ఆశయాలు, ఆలోచనలు, సంస్కరణలు, పోరాటాలు జగనన్న ముందుకు తీసుకెళ్తున్నారని, మనమంతా కూడా జగనన్నకు అండగా ఉండాలని, తోడుగా ఉండాలని కోరారు.

## సుప్రీంలో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

**● రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంపై స్టే ● రామానాయుడు స్టూడియోకు 35 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం ● లేఅవుట్‌గా మార్చి అమ్ముకునేందుకు అనుమతించిన వైసీపీ ప్రభుత్వం ● సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**



విశాఖపట్నం... విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆ భూములను లేఔట్ గా మార్చి అమ్మడంపై స్టే విధించింది. 2003 సెప్టెంబర్ 13న అప్పటి ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్న అవసరాలు మినహా ఇతర కార్యకలాపాలకు ఆ భూములు వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నోటీసులపై మార్చి 11లోవు స్పందించాలని ఆదేశించింది. వివాదం విషయంలోని వెళ్తే... రామానాయుడు స్టూడియోకు సినీ అవసరాల కోసం 2003లో అప్పటి ప్రభుత్వం విశాఖలో 35 ఎకరాల భూమిని కేటాయించింది. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోస్టల్ నిబంధనలకు విరుద్ధంగా లేఔట్ గా మార్చి ఇతర కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు అనుమతించింది. ఈ వ్యవహారాన్ని విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృాఎష్ణబాబు హైకోర్టులో సవాల్ చేశారు. పిటిషన్ ను హైకోర్టు కొట్టి వేయడంతో... ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణను జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ అభయ్ ఎస్ ఓఖాల ధర్మాసనం చేపట్టింది. రామానాయుడు స్టూడియోకి భూమిని ఎందుకు కేటాయించారు? ఇప్పుడు వేరే కార్యకలాపాలు చేపట్టారా? అని పిటిషనర్ తరవు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. సినీ స్టూడియో నిర్మాణానికి భూమిని కేటాయించారని.. దానికి అనుగుణంగా స్టూడియో నిర్మాణం చేపట్టకుండా... లేఔట్ వేసి అమ్మకాలకు సిద్ధం చేశారని కోర్టుకు న్యాయవాది తెలిపారు. దీంతో స్టే విధించిన కోర్టు ప్రభుత్వం, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.వాస్తవానికి స్టూడియోకు ఇచ్చిన స్థలంలో లేఔట్ వేసి ఇళ్లను నిర్మించడం చట్ట విరుద్ధం. అయితే దీనికి జిల్లా కలెక్టర్ కూడా ఎన్ఓసీ ఇవ్వడం గమనార్హం. దగ్గుబాటి సురేశ్ బాబు పేరు మీదనే లేఔట్ వేశారు. అయితే, దీని వెనుక వైసీపీ ప్రభుత్వ పెద్దల బెదిరింపులు ఉన్నాయని... తెరవెనుక వ్యవహారం నడువుతున్నది వైసీపీ పెద్దలే అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## పవన్‌కల్యాణ్‌తో ఎంపీ బాలశౌరి భేటీ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన అధినేత పవన్కల్యాణ్తో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి భేటీ అయ్యారు. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన జనసేనలో చేరనున్నట్లు ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్లో పవన్తో బాలశౌరి భేటీ అయ్యారు. ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులపై వీరిద్దరూ చర్చించినట్లు సమాచారం. సీఎం జగన్కు అత్యంత సన్నిహితుడైన బాలశౌరి వైసీపీకి రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. ఉమ్మడి కృాఎష్ణా జిల్లా పరిధిలో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. ఆయన బందరు నుంచి బరిలోకి దిగుతారా? లేదా సొంతూరు గుంటూరుపై గురిపెట్టారా? అన్న చర్చ జోరుగా సాగుతోంది.

## భువనేశ్వర్ పర్యటనలో నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారుల బృందం



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : నైపుణ్యాల అభివృాఎద్ధి, శిక్షణ శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ నేతృాఎత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృాఎద్ధి సంస్థ అధికారుల బృాఎందం వారి రెండు రోజుల భువనేశ్వర్ పర్యటనలో భాగంగా రెండో రోజు శుక్రవారం బహుళ ప్రభుత్వాల, యునెస్కో, ప్రపంచ బ్యాంకు నీతి ఆయోగ్ ల గుర్తింపు పొందిన మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ యొక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అయిన సెంచురియన్ యూనివర్సిటీ ను సందర్శించింది. అక్కడ అందిస్తున్న శిక్షణల వివరాలను అడిగి తెలుసుకుని, శిక్షణ తరగతులను, ప్రయోగశాలను, నెలకొని ఉన్న పరిశ్రమలను సందర్శించి, శిక్షణ పొందుతున్న విద్యార్థులతో సంభాషించారు. అనంతరం ఉషా పాధీ ని కలిసి నైపుణ్యాల అభివృాఎద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను, తదుపరి అంశాలను గూర్చి వారితో సంభాషించారు. ఈ కార్యక్రమంలో, నైపుణ్యాల అభివృాఎద్ధి , శిక్షణ శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తో పాటు ఎస్. శ్రీనివాసరావు, కృాఎష్ణా జిల్లా నైపుణ్యాభివృాఎద్ధి అధికారి, విజయవాడ ప్రాంతీయ నైపుణ్య అభివృాఎద్ధి అధికారి , యు.సాయి కుమార్ – పార్వతీపురం మన్యం జిల్లా నైపుణ్యాభివృాఎద్ధి అధికారి, సాయి కృాఎష్ణ చైతన్య – విశాఖపట్నం జిల్లా నైపుణ్యాభివృాఎద్ధి అధికారి, బి.దీప్తి, కర్నూల్ జిల్లా, జి.శ్రీనివాస్, కాకినాడ జిల్లా, రాహుల్, సీనియర్ కన్సల్టెంట్, జె. రవి తేజ యాదవ్, అసోసియేట్ మేనేజర్ ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు రాష్ట్రంలో బంగ్లాదేశ్ బృందం పర్యటన



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ ద్వారా ఏ పీ సీ ఎన్ ఎఫ్ పేరుతో అమలవుతున్న ప్రకృాఎతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు 15 మందితో కూడిన బంగ్లాదేశ్ ప్రతినిధి బృాఎందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. కృాఎష్ణా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో చేపట్టనున్న నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఈ బృాఎందం సభ్యులు ఈ నెల 19న కృాఎష్ణా జిల్లాలో పర్యటించింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం స్థాపించిన పల్లి కర్మ సహాయక ఫౌండేషన్ సీనియర్ అధికారులు ఈ బృాఎందంలో ఉన్నారు. 1 కోటి 75 లక్షల మంది సభ్యత్వం కలిగిన పల్లి కర్మ సహాయక ఫౌండేషన్ సంస్థ బంగ్లాదేశ్ లో పేదరిక నిర్మూలనలో అత్యంత ప్రధాన భూమిక పోషిస్తుంది. సంస్థ సభ్యుల్లో 90 శాతం పైగా మహిళలే ఉన్నారు. ఈ సంస్థ వివిధ రంగాలలో కృాఎషి చేస్తున్న వేర్వేరు ఎన్జీవో ల భాగస్వామ్యం కలిగి ఉంది. రాష్ట్రంలో పర్యటిస్తున్న బృాఎందంలో ఫౌండేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ అకోండ్ మొహమ్మద్ రఫీకుల్ ఇస్లాం, జనరల్ మేనేజర్తా ఫిక్ హస్సన్ షా చౌదరి, మేనేజర్లు ఆఫ్రిన్ సుల్తానా, కపిల్ కుమార్ పాల్ , అసిస్టెంట్ మేనేజర్లు ఎం డీ ఇస్రైల్ హొస్సేన్, శంసాద్ ఫర్జానా, రూరల్ మైక్రో ఎంటర్ ప్రైజ్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్టు, డిప్యూటీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఏ కే ఎం జహీరుల్ ఇస్లాం, సెక్టార్ వాల్యూ చైన్ స్పెషలిస్ట్ ఎండీ రఫీజుల్ ఇస్లాం, వాల్యూ చైన్ ప్రాజెక్టు మేనేజర్ ఎండీ ఇరఫామ్ అలీ, ఐసీటీ స్పెషలిస్ట్ సజాల కుమార్ దాలీ, అసిస్టెంట్ మేనేజర్ అబూ సలే ఎండీ రజీబ్, ఏ కే ఖాన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం ఏ జలీల్, ఢాకా ఎలెక్ట్రిక్ సప్లయ్ అథారిటీ ప్రాజెక్టు మేనేజర్ ఎం డీ సైదుర రహమాన్, హీథర్ హౌస్ అసోసియేట్ మిళింద్ సక్సేనా, పార్టనర్ డాక్టర్ మధుశ్రీ బెనర్జీ, నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ ప్రతినిధి స్మితా జాకోబ్ లు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ బృాఎంద సభ్యులు వ్యవసాయం, కీటక శాస్త్రం, పౌష్టికాహారం, వెటెరినరీ తదితర రంగాలలో విశేష నైపుణ్యం గలిగినవారు.హీథర్ హౌస్ విద్యా రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహిస్తూ సర్టిఫికేట్ కోర్సు లను నిర్వహించడం, విజ్ఞాన యాత్రలను ప్రోత్సహించడం వంటి చర్యలను చేపడుతుంది. తొలి రోజు 19 వ తేదీన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్ గన్నవరంలోని పార్క్ ఎలైట్ హోటల్ లో ప్రకృాఎతి వ్యవసాయంపై రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ క్రమంలో ఇటీవల చోటుచేసుకొన్న మిషాంగ్ తూఫాన్ ను అధిగమించిన ప్రకృాఎతి వ్యవసాయ పంటలపై రూపొందించిన వీడియో ను ప్రదర్శించారు. ఎదుర్కొన్న తట్టుకొని నిలబడ్డ ప్రకృాఎతి వ్యవసాయ క్షేత్రాలపై అంతకు ముందు బృాఎంద సభ్యులు బంగ్లాదేశ్ దేశంలో తమ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ లో జరుగుతున్న ప్రకృాఎతి వ్యవసాయం లో తెలుసుకోగోరు పద్ధతులను వివరించారు. రాష్ట్రంలో ప్రకృాఎతి వ్యవసాయం ఆరంభ స్థాయి నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రగతిని, సాధిస్తున్న సత్ఫలితాలను బంగ్లాదేశ్ ప్రతినిధి బృాఎందం కు స్పష్టం చేశారు. ప్రెసెంటేషన్ ముగిసిన అనంతరం బృాఎంద సభ్యులు అడిగిన సందేహాలను శ్రీ విజయ్ కుమార్ నివృాఎత్తి చేశారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఈ బృాఎందం తొలి రోజు కృాఎష్ణా జిల్లాలోని బావులపాడు గ్రామంలో రైతు సాధికార సంస్థ అధికారులు జీవ ఎరువుల తయారీ పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన లైవ్ డెమాన్స్ట్రేషన్ లో బీజామృాఎతం, ద్రవ జీవామృాఎతం తయారీని పరిశీలించారు. ఆనంతరం ప్రకృాఎతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలను పొందుపరుస్తూ వేసిన ప్రకృాఎతి వ్యవసాయ చక్రం ను సందర్శించారు. అదే గ్రామంలో రవి కుమార్ అనే రైతుకు చెందిన వెజిటబుల్ మోడల్ ను కూడా బృాఎందం సందర్శించింది. అనంతరం రామ్ మోహన్ రావు రైతు పప్పు ధాన్యాలు– అంతర పంటలతో సాగు చేస్తున్న ఏ గ్రేడ్ మోడల్ ను మరియు ఏ టీ ఎం మోడల్ ను సందర్శించారు. ఈ బృాఎందం కనుమోలు గ్రామంలో ప్రకృాఎతి వ్యవసాయం అనుసరిస్తున్న కాంపాక్ట్ బ్లాక్ లో నిర్వహించిన ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ లో పాల్గొని ప్రకృాఎతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు. అనంతరం కాకులపాడు గ్రామంలో కాంపాక్ట్ బ్లాక్, ఏ గ్రేడ్ మోడల్. రబీ డ్రై సోయింగ్ మోడల్స్ ను సందర్శించారు.

## అంబేద్కర్ కోరుకున్న రాజ్యాంగ వ్యవస్థ తెచ్చారు

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే కార్యక్రమం, దేశంలో ఎక్కడా లేని విధంగా జరుగుతున్న గొప్ప కార్యక్రమం అని సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ఒకప్పుడు చంద్రబాబు మమ్మల్ని అవమానించారు. మా దేవుడ్ని అవమానించారు. మాపై దాడులు, అమానుషాలు చేయించారు, అంబేద్కర్ విగ్రహం పెడతామని అవమానించారు, కానీ మీ పాలనలో దళితులు గుండెలపై చేయి వేసుకుని ధైర్యంగా బతుకుతున్నారు,

అంబేద్కర్ కోరుకున్న రాజ్యాంగ వ్యవస్థ తెచ్చారు, మా కులాల స్థితిగతులు మార్చారు, ఏ రాష్ట్రంలో లేని విధంగా మీరు అంబేద్కర్ ని మీ గుండెల్లో, మీ కుటుంబంలో ఒకరిగా చేసుకున్నారు, దేశంలో ఉన్న దళితులకు మీరు గుండె నిబ్బరం ఇచ్చారు, విజయవాడలో కొండ మీద అమ్మవారు అయితే కొండ కింద అంబేద్కర్ ని పెట్టారు, మీ రుణం తీర్చుకుంటాం అన్నా, రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా మన జగనన్నను ఆశీర్వదించాలన్నారు.

# దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం

### జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు స్వావలంబన సాధించేలా వారి జీవన ప్రమాణాలను పెంచడమే జైభారత్ నేషనల్ పార్టీ లక్ష్యమని పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. అవసరమైతే ప్రభుత్వానికే ప్రజలు సాయం అందించేలా, కులమతాలకు అతీతంగా, ప్రజా ప్రగతిని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాది, బహుజన సమాజ్ పార్టీ నాయకుడు లంకా కరుణాకర్ దాస్ జైభారత్ నేషనల్ పార్టీలో జేడీ లక్ష్మీనారాయణ సమక్షంలో చేరారు. ఆయనతోపాటు పలువురు దళిత, క్రిస్టియన్ నాయకులు పెద్ద ఎత్తున జైభారత్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయవాడలోని కేసీ ఫంక్షన్ హాలులో జరిగిన సభలో జేడీ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను, బడుగుబలహీన వర్గాలను పైకి తేవడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. అందుకే, డాక్టర్ లంకా కరుణాకర్ దాస్ కు జైభారత్ నేషనల్ పార్టీలో ఉపాధ్యక్ష పదవి ఇచ్చి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. భయపడకు.. నిన్ను పేరు పెట్టి పిలిస్తున్నా...అంటూ, బైబిల్ వాక్యాన్ని ఉటంకించిన జేడీ లక్ష్మీనారాయణ అవినీతి, విధ్వంసం, డ్రగ్స్, రౌడీయిజం లేని ఆంధ్రప్రదేశ్ కావాలన్నారు. తనకు పలు రాజకీయ పార్టీల నుంచి ఆహ్వానాలు, ఒత్తిడులు ఉన్నా నిజాయితీ కలిగిన జేడీ లక్ష్మీనారాయణ సారథ్యం వహిస్తున్న జైభారత్ నేషనల్ పార్టీలో తాను చేరారని డాక్టర్ లంకా కరుణాకర్ చెప్పారు. ఆర్థిక బానిసత్వం నుంచి విముక్తి కోసం ప్రజలంతా జై భారత్ పార్టీని బలపరచాలని లంకా కరుణాకర్ పిలువునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా తన క్రిస్టియన్ సంస్థ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన తాము, రాష్ట్రంలోని 676 మండలాల్లో ఉపాధి కల్పన, మహిళల ఉన్నతి కార్యక్రమాలను చేపడతామన్నారు. జైభారత్ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు మాట్లాడుతూ, ఏపీలోని అన్ని పార్టీలు ప్రత్యేక హోదా సాధించే ప్రయత్నాన్ని చిత్తశుద్ధిగా చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో లక్కెపోగు భాస్కర్, చాట్ల రాజశేఖర్, కిశోర్, గురివిందపల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. ఎ లేజర్, అశోక్ బాబు, నిర్మల, కుమారి తదితర దళిత క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన నేతలు జైభారత్ నేషనల్ పార్టీలో చేరారు. జైభారత్ నేషనల్ పార్టీ ఉపాధ్యక్షుడిగా డాక్టర్ లంక కరుణాకర్ దాస్ : జైభారత్ నేషనల్ పార్టీకి ఉపాధ్యక్షుడిగా డాక్టర్ లంక కరుణాకర్ దాస్ ను నియమిస్తూ, పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ప్రకటన చేశారు. బి.ఎస్.పి. నాయకుడిగా, అడ్వకేట్ గా, క్రిస్టియన్ సంఘాల ప్రతినిధిగా ఉన్న కరుణాకర్ కు దళితుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఈ పదవి కల్పించినట్లు పేర్కొన్నారు.

## పుంగనూరులో సినీ సంక్రాంతి సందడి

**● విజేతలకు సినీ తారల చేతుల మీదుగా బహుమతులు ● పుంగనూరులో సందడి చేసిన తమన్నా, సింగర్ సునీత, యాంకర్ సుమ ● వచ్చే ఏడాది భారీ ఎత్తున పోటీలు ● భారత చైతన్య యువజన పార్టీ అధినేత బొడె రామచంద్రయాదవ్ ● 400 మంది ఆడపడుచులకు బహుమతులు అందజేత**



పుంగనూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : పుంగనూరులో ప్రముఖ సినీ నటి తమన్నా, యాంకర్ సుమ, నేపథ్య గాయని సునీత తదితరులు సందడి చేశారు. భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బొడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోటీల విజేతలకు శుక్రవారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. విజేతలకు ప్రముఖ సినీ నటి తమన్నా, సింగన్ సునీత, యాంకర్ సుమ చేతుల మీదుగా బహుమతులు, కానుకలు అందజేశారు. తెలుగు సంస్కృాఎతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జరువుకునే పండుగ సంక్రాంతి, ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని తమన్నా అన్నారు. వచ్చే ఏడాదిఇక్కడి సంక్రాంతి వేడుకలో తాను తప్పక పాల్గొంటానని తెలిపారు.

**వచ్చే ఏడాది మరింత భారీగా నిర్వహణ : బొడె రామచంద్ర యాదవ్**

ఈ సందర్భంగా బొడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ భగవంతుడు ఆశీర్వదిస్తే వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలను రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా భారీ ఎత్తున పుంగనూరులో నిర్వహిస్తామని తెలిపారు. తాము ఇచ్చిన చిన్న పిలువునకు నియోజకవర్గంలోని వందలాది మంది ఆడపడుచులు స్పందించి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారని, వారందరికీ ధన్యవాదుల తెలిపారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగు నివ్వాలని ఆకాంక్షించారు రామచంద్ర యాదవ్. ముఖ్యంగా సంక్రాంతి అంటే రైతుల పండుగ, కావున సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మంచి పంట పండాలని, మహిళందరికీ సౌభాగ్యం అందించాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగకు పుంగనూరులో ఒక ప్రత్యేకత ఉందన్నారు. సంక్రాంతి రోజు నుండి నెల రోజుల పాటు ఇక్కడి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొని ఉంటుందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తాము నిర్వహించిన ముగ్గుల పోటీకి వేలాది మంది ఆడపడుచులు, మహిళలు పాల్గొనడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంకా భారీ ఎత్తున పోటీలు నిర్వహించాలని భావించినప్పటికీ పుంగనూరు నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ముగ్గుల పోటీలు మాత్రమే నిర్వహించడం జరిగిందన్నారు. ఆ కారణాలు ఏమిటి అనేది తాను ఇప్పుడు చెప్పదల్చుకోలేదని, అందరికీ తెలుసునని అన్నారు. వచ్చే ఏడాది భారీ ఎత్తున సంక్రాంతి సందర్భంగా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు, రైతులకు ఎద్దుల పోటీలు, యువతకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తామని రామచంద్ర యాదవ్ చెప్పారు.

విజేతలకు బహుమతులు, కానుకలు : మొదటి బహుమతిగా ఏడుగురికి ఒక్కొక్కరికి రూ. 50,116లు చొప్పున బహుమతి అందజేశారు.

పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలో మొదటి బహుమతి వసంత కుమారి, పుంగనూరు రూరల్ మండలం నుండి జే లోహిత, చౌడేపల్లి మండలం నుండి ఆర్ కుసుమ, సోమల మండలం నుండి బి చిన్న రెడ్డమ్మ, సదుము మండలం నుండి డి అనసూయ, పులిచర్ల మండలం నుండి ఎం హేమలత, రొంపిచర్ల మండలం నుండి జి రెడ్డి రేణుక లకు మొదటి బహుమతి అందజేశారు. ఆ తర్వాత ద్వితయ బహుమతి మండలానికి ముగ్గురు చొప్పున మొత్తం 21 మందికి రూ. 25,116లు చొప్పున, తృాఎతీయ బహుమతి మండలానికి 9 చొప్పున మొత్తం 63 మందికి రూ.5,116లు చొప్పున నగదు బహుమతి అందజేశారు. అలానే పోటీలో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకూ సంక్రాంతి ప్రత్యేక కానుకలు అందించారు.


**Invesco Mutual Fund**

The details of upcoming Investor Awareness Program(s) ('IAP') are as follows:

| Date | Time | Join the Zoom Video Call | Meeting ID | Passcode |
|---|---|---|---|---|
| Jan 24, 2024 | 4.00pm | https://invesco.zoom.us/j/86582562178?pwd=mqFbVT0E9tUaQl6OEylKukfbdGp9Gw.1 | 865 8256 2178 | 293777 |

Those who are interested to attend IAP are requested to email the details to us at iap@invesco.com

Date: Jan 20, 2024

Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

**Repco Home Finance**

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రాజమండ్రి బ్రాంచ్:** నెం. 7-24-3, సరోజినీ దేవి కాంప్లెక్స్, టి.నగర్, అడ్డివికొండవారి వీధి, రాజమండ్రి - 533101

**డిమాండ్ నోటీస్**

**ఋణగ్రహీత: శ్రీమతి కోమలి నాగ సులోచన,** W/o, కోమలి శ్రీనివాసరావు, డో.నం. 8-71, చింత చెట్టు సెంటర్, మెయిన్ రోడ్, కొంతమూరు, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా- 533 102. **సహ-ఋణగ్రహీత: శ్రీ కోమలి శ్రీనివాసరావు,** S/o, కృష్ణారావు, డో.నం. 8-71, చింత చెట్టు సెంటర్ మెయిన్ రోడ్, కొంతమూరు, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా - 533 102. **హామీదారు-I (లోన్ A/c నం. RJM00233):** శ్రీ M. సుబ్రమణ్యం, S/o. మునేశ్వరరావు, డో. నం. 9-73/A, కొంతమురు, కోలమూరు, రాజమండ్రి - 533 103. **హామీదారు-II (లోన్ A/c నం. RJM00430):** శ్రీమతి K. గాయత్రీ దేవి, W/o. అచ్యుత రామ శాస్త్రి, డో.నెం. 5-2-99, సెయింట్ అన్స్ స్కూల్ దగ్గర, 1వ లేన్, నేతాజీ నగర్, రాజమండ్రి - 533 123.

**డిమాండ్ నోటీసు తేదీ: 08-11.2023, లోన్ A/C నం.1401860000233 & 1401860000430, మంజూరు తేదీ: 26-10-2010 & 25-04-2012, లోన్ రకం: ఇంటి నిర్మాణం, వ్యయం: రూ.6,50,000/- & రూ.5,00,000/- (ఈ మొత్తంలో రూ.4,00,000/- పంపిణీ చేయబడింది), NPA తేదీ: 29-09-2021, లోన్ బకాయి మొత్తం రూ.3,00,827/- & రూ.1,42, 246/- 07-11-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి యొక్క వివరణ**

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, పిడింగొయ్యి సబ్ రిజిస్ట్రీలో ఉన్న ఆస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్సిల్, కొలమూరు గ్రామపంచాయతీకి చెందినది, కొలమూరులోని హేమ్లాట్, కొంతమూరు గ్రామం, Z-మెరక, పూర్తి విస్తీర్ణంలో Ac 0.29 సెంట్లు R.S.No 403/1A మరియు పూర్తి స్థాయి భూమి. R.S.Noలో ఉన్న Ac. 0.17 సెంట్లు 403/1B, మొత్తంగా Ac. 0.46 సెంట్లు, అందులో నార్తర్న్ సైడ్ భూమిని కలిగి ఉంది. 0.15 సెంట్లు, అందులో 377 చ.గజాల సదరన్ సైడ్ సైట్, సౌత్ వెస్ట్ కార్నర్ సైట్, RCC రూఫ్ బేరింగ్ D.No. 9-47/4 సౌత్ ఈస్ట్ కార్నర్‌లో ఉంది మరియు ఉత్తరం వైపున ఉన్న లేన్ 3 ఐటమ్‌ల క్రింద మొత్తం 188.33 చదరపు గజాల సరిహద్దు:- ఐటమ్ నంబర్ 1 (ఖాళీ స్థలం):- తూర్పు : సైట్ కోమలి రాంపండుకు చెందినది (దాత యొక్క 3వ కుమారుడు) 26.0 అడుగులు, పశ్చిమం :స్కూల్ 26.0 అడుగులు, ఉత్తరం:3వ అంశం లేన్ 35.0 అడుగులు, దక్షిణం: ఆస్తి డాక్టర్ అలీకి 35.0 అడుగులు, పైన పేర్కొన్న సరిహద్దులలో 101.11 చదరపు గజాల ఖాళీ స్థలంలో ఉంది. , ఐటమ్ నెం.2 (సైట్‌తో పాటు RCC రూఫ్ షాప్) కోసం సరిహద్దులు:- తూర్పు: రోడ్డు, 13.0 అడుగులు, పడమర: స్థలం కర్నాలి రాంపండు (దాత యొక్క 3వ కుమారుడు) 13.0 అడుగులు, ఉత్తరం: RCC పైకప్పు దుకాణం కోమలికి చెందినది రాంపండు (దాత ద్వారా బహుమతిగా ఇవ్వబడింది) 43.0 అడుగులు, దక్షిణం: ఆస్తి 43.0 అడుగులు వైద్యుడికి చెందినది పైన పేర్కొన్న సరిహద్దుల స్థలంలో 62.11 చదరపు గజాలతోపాటు RCC రూఫ్ షాప్ (షట్టర్‌తో పాటు) D.No. 9-47/4 అన్ని నిర్మాణాలతో పాటు, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ బేరింగ్ నెం. 1779. ఐటమ్ నంబర్ 3 (జాయింట్ లేన్ సైట్):- తూర్పు: రోడ్డు 04.0 అడుగులు, పశ్చిమం: పాఠశాల 04.0 అడుగులు, ఉత్తరం: ఆస్తి చెందుతుంది కోమలి వెంకట కృష్ణకు, సర్వేశ్వరరావు 113.0 అడుగులు, దక్షిణం: 1వ ఐటం కొంత మేరకు మరియు ఆస్తి కోమలి వెంకట కృష్ణ సర్వేశ్వరరావు 113.0 అడుగులు, పై సరిహద్దుల స్థలంలో 50.22 చదరపు గజాలలో, అందులో 'ఒక వాటా హక్కులు. మూడు అంశాలలో, ఐటెమ్ నం. 1 & 2 పూర్తిగా అంటే, 101.11 చ.గజాలు + 62.11 చ.గజాలు (షాప్‌తో పాటు) మొత్తం 163.22 చ.గజాలు మరియు ఐటమ్ నంబర్ 3లోని ఉమ్మడి హక్కుల వాటా 25.11 చ.గజాలుకి వస్తుంది. అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో పాటు మొత్తం 188.33 చ.గజాలు.

**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి చెప్పబడిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. పైన **పేర్కొన్న ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. అక్నాలెడ్జ్ బకాయితో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీ అందరికీ నోటీసు పంపబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు** బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & కింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**, సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. ఆస్తులు, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయండి. మేము మీ దృష్టిని సెకనుకు ఆకర్షిస్తాము. సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క 13 (8) ప్రకారం, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు, ఒకవేళ సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే,సురక్షిత రుణదాత ద్వారా విధించే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

**తేది: 08-11-2023**


**అధీకృత అధికారి**
**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,**



# మహానగరంలో మహనీయుని విగ్రహం

## రాజ్యాంగనిర్మాతకు ఏపి సర్కారు అరుదైన గౌరవం
## అడుగుల భారీ విగ్రహం ఆవిష్కరణం

**భారత రాజ్యాంగ రూపశిల్పి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్. అంబేడ్కర్ కు ఏపీ ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని కల్పించింది.మతాతీతమైన విగ్రహాల్లో ప్రపంచంలోనే అతి ఎత్తైనది ఈ మహనీయుడి విగ్రహం రూపొందింది. 206 అడుగుల ఎత్తుతో అంబేడ్కర్ విగ్రహం నిర్మించబడింది. విజయవాడ నగరం నడిబొడ్డున స్వరాజ్య మైదానంగా పిలిచే పీడబ్ల్యూడి గ్రౌండ్స్‌లో ఈ విగ్రహం ఏర్పాటు చేయబడింది. శుక్రవారం సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. దీనికి స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అనే పిలుస్తున్నారు. మరి.. ఆ పేరే పెట్టడానికి బలమైన కారణాలు ఉన్నాయి. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం**



న్యాయనిపుణుడు, విప్లవకారుడు, అందరికీ నాయకుడు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం.

గత ఏడాది అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఏప్రిల్ 14న హైదరాబాద్ లో ప్రారంభించారు.

హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ సరస్సు ఒడ్డున ఉన్న 50 అడుగుల పీఠంపై 360 టన్నుల స్టెయిన్ లెస్ స్టీల్, 114 టన్నుల కాంస్యంతో 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని తయారు చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని చారిత్రాత్మక స్వరాజ్ మైదానంలో 81 అడుగుల పీఠంపై 125 అడుగుల ఎత్తు (మొత్తం 206 అడుగులు) ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సామాజిక న్యాయం విగ్రహంగా హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని ఎత్తు పరంగా రెండో స్థానానికి నెట్టారు. 400 టన్నుల ఉక్కు విగ్రహం వద్ద కాన్ఫరెన్స్ హాల్, ఇండోర్ ఆడిటోరియం, అంబేద్కర్ జీవితంపై లైబ్రరీ, అంబేద్కర్ స్మృతి వనం వద్ద మ్యూజియం ఉంటాయి.

బెజవాడ స్వరాజ్ మైదానంలో నిర్మిస్తున్న భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతి వనాన్ని ముఖ్య మంత్రి జగన్ జాతికి అంకితం చేసారు ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ విగ్రహం దేశంలోనే అతి పెద్ద విగ్రహంగా ప్రభుత్వం పేర్కొంటోంది. ఈ విగ్రహం 206 అడుగుల ఉందని ఇందులో 81 అడుగులు బేస్ ఉంటే, 125 అడుగులు విగ్రహం ఉందని తెలిపింది. రాత్రి వేళలో ఈ విగ్రహం కనిపించేలా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. దీనికి స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ పేరుతో దీన్ని ఆవిష్కరించనున్నారు. ఇవాళ సీఎం చేతుల ఆవిష్కరించే విగ్రహాన్ని చూసేందుకు జనవరి 20 నుంచి సామాన్య పర్యాటకులకు అవకాశం కల్పిస్తారు.

### 404 కోట్లతో ప్రాజెక్టు

ఈ ప్రాజెక్టు 18.18 ఎకరాల్లో నిర్మించారు. దీని కోసం 404.35 కోట్లు ఖర్చు పెట్టారు. నిలువెత్తు అంబేద్కర్ విగ్రహంతోపాటు అందమైన గార్డెన్ కూడా రూపుదిద్దారు. దీన్ని ఎంస్ అసోసియేట్ సంస్థ దీన్ని డిజైన్ చేసింది. ఇక్కడ విగ్రహంతోపాటు వాటర్ బాడీస్, మ్యూజికల్ ఫౌంటేన్లు, చిన్నారులు ఆడుకోవడానికి వీలుగా ఏర్పాటు చేసిన పార్క్, వాకింగ్ కోసం ట్రాక్ ప్రత్యేక ఆకర్షణలుగా చెప్పవచ్చు. ఈ స్మృతి వనంలో అంబేద్కర్ జీవిత విశేషాలు చెప్పే ఆర్ట్ వర్క్‌ను ఏర్పాటు చేశారు. మంత్రి మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసి పనులను పర్యవేక్షిస్తూ ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యేలా చేశారు.



యాంఫి థియేటర్, మ్యూజియం



గ్రంథాలయం, ఎక్స్‌పీరియన్స్ సెంటర్



యాంఫి థియేటర్, మ్యూజియం

### స్మృతి వనంలో గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు రెండు అంతస్తులు

స్మృతి వనంలో గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు రెండు అంతస్తులు ఉంటాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో నాగులు హాల్స్ ఉంటాయి. ఇందులో ఓ సినిమా హాలు ఉంటుంది. మిగిలిన మూడు హాళ్లు అంబేద్కర్ చరిత్ర తెలిపే డిజిటల్ మ్యూజియం ఉంటుంది. ఇందులో 75 మంది కూర్చునేందుకు వీలుగా ఉంటుంది. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద మ్యూజియంగా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

మొదటి అంతస్తులో 2250 చదరపు అడుగులు విస్తీర్ణం కలిగిన నాలుగు హాళ్లు ఉంటాయి. ఒక హాల్లో అంబేద్కర్‌కు దక్షిణ భారత దేశంతో ఉన్న అనుబంధాన్ని తెలిపే వివరాలు ఉంచారు. మిగతా హాళ్లలో లైబ్రరీ, మ్యూజియంలు ఉంటాయి. సెకండ్ ఫ్లోర్‌లో వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు హాల్‌లు ఉంటాయి. వీటిని దేనికి ఉపయోగించాలో ఇంకా నిర్ణయం తీసుకోలేదు. వీటితోపాటు ఇక్కడ మినీథియేటర్లు, ఫుడ్‌కోర్టు, కన్వెన్షన్ సెంటర్ ఉన్నాయి. పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈ భవనాలను ఐసోసెల్స్ ట్రెపీజయం ఆకారంలో నిర్మించారు. దీని కోసం రాజస్థాన్ నుంచి తెప్పించిన పింక్ రాక్‌ను ఉపయోగించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రజలకు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేలా వీడియో సిస్టం ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని మాత్రం విజయవాడకు చెందిన ప్రసాద్ ఆధ్వర్యంలో రూపుదిద్దారు.

### 'స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్'.. అని పెట్టడానికి కారణం




న్యాయనిపుణుడు, విప్లవకారుడు, అందరికీ నాయకుడు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం. గత ఏడాది అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఏప్రిల్ 14న హైదరాబాద్ లో ప్రారంభించారు.

హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ సరస్సు ఒడ్డున ఉన్న 50 అడుగుల పీఠంపై 360 టన్నుల స్టెయిన్ లెస్ స్టీల్, 114 టన్నుల కాంస్యంతో 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని తయారు చేశారు.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని చారిత్రాత్మక స్వరాజ్ మైదానంలో 81 అడుగుల పీఠంపై 125 అడుగుల ఎత్తు (మొత్తం 206 అడుగులు) ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సామాజిక న్యాయం విగ్రహంగా హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని ఎత్తు పరంగా రెండో స్థానానికి నెట్టారు. 400 టన్నుల ఉక్కు విగ్రహం వద్ద కాన్ఫరెన్స్ హాల్, ఇండోర్ ఆడిటోరియం, అంబేద్కర్ జీవితంపై లైబ్రరీ, అంబేద్కర్ స్మృతి వనం వద్ద మ్యూజియం ఉంటాయి.

### విగ్రహం ప్రత్యేకతలు ఇవే




అంబేద్కర్ విగ్రహం ఎత్తు- 125 అడుగులు
పెడస్టల్(బేస్) ఎత్తు- 81 అడుగులు
పెడస్టల్ సైజు - 3,481 చదరపు అడుగులు
పెడస్టల్‌తో కలిసి విగ్రహం మొత్తం ఎత్తు- 206 అడుగులు
నిర్మించే అంతస్తులు- జీ ప్లస్‌టు
విగ్రహానికి వాడిని కాంస్యం- 120 మెట్రిక్ టన్నులు
విగ్రహం నిర్మాణం లోపలకు వాడిన స్టీల్- 400 మెట్రిక్ టన్నులు
అంబేద్కర్ స్మృతివనానికి ఖర్చు చేసిన మొత్తం- 404.35 కోట్లు
శాండ్ స్టోన్ 2,200 టన్నులు
పనులు ప్రారంభ తేదీ- మార్చి 21, 2022
విగ్రహం ఆవిష్కరించే తేదీ-జనవరి 19, 2024

సూర్య
హైదరాబాద్ శనివారం
20 జనవరి 2024


# సుమిత్ నగాల్ ఓటమి..!



ఆస్ట్రేలియా ఓపెన్ 2024లో భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ పోరాటం ముగిసింది. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో సుమిత్ నగాల్ 6-2, 3-6, 5-7, 4-6 తేడాతో చైనా ప్లేయర్ జున్చెంగ్ షాంగ్ చేతిలో ఓటమి పాలయ్యాడు. 2 గంటల 50 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్లో సుమిత్ నగాల్ తేలిపోయాడు. అసాధారణ ప్రదర్శనతో తొలి సెట్ను సొంతం చేసుకొని శుభారంభం చేసిన అతను అనవసర తప్పిదాలతో వరుసగా మూడు సెట్లలో ఓడి మ్యాచ్ను చేజార్చుకున్నాడు. దాంతో సుమిత్ నగాల్ సంచలన ప్రదర్శనకు రెండో రౌండ్లోనే తెరపడింది. మూడేళ్ల తర్వాత ఓ గ్రాండ్స్లామ్ టోర్నీకి అర్హత సాధించిన సుమిత్ నగాల్... రెండో రౌండ్క చేరుకోవడం ద్వారా రూ. 98 లక్షల ప్రైజ్మనీని సొంతం చేసుకున్నాడు. గత మంగళవారం జరిగిన తొలి రౌండ్లో సుమిత్ నగాల్ 6-4, 6-2, 7-6(7-5)తో 27వ ర్యాంకర్ అలెగ్జాండర్ బబ్లిక్(కజకిస్థాన్)ను ఓడించాడు. ఆస్ట్రేలియా ఓపెన్ చరిత్రలో దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత ఓ సీడెడ్ ఆటగాడిని ఓడించిన భారత ఆటగాడిగా నగాల్ చరిత్రకెక్కాడు. 1989లో భారత టెన్నిస్ దిగ్గజం రమేశ్ కృష్ణన్.. అప్పటి వరల్డ్ నెంబర్ 1 మ్యాట్స్ విలాండర్ను రెండో రౌండ్లో ఓడించాడు. ఆస్ట్రేలియా ఓపెన్ 2021లో అతను తొలి రౌండ్లోనే ఓడిపోయాడు. ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల సింగిల్స్లో ఏ భారత ఆటగాడు మూడో రౌండ్ దాటలేదు. భారత్ తరఫున రమేశ్ కృష్ణన్ మాత్రమే మూడో రౌండ్కు చేరుకున్నాడు. ఆయన తన కెరీర్లో ఐదు సార్లు మూడో రౌండ్ వరకు వెళ్లాడు. 1983, 84, 87, 88, 89లో రమేశ్ కృష్ణన్ మూడో రౌండ్లో ఓడాడు. భారత టెన్నిస్ స్టార్లు లియాండర్ పేస్, విజయ్ అమృతరాజ్ రెండో రౌండ్లోనే ఇంటి బాట పట్టారు.



## సూపర్ ఓవర్‌కు కోహ్లీనే కారణం

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీ సూపర్ ఫీల్డింగ్ కారణంగానే అఫ్గానిస్థాన్‌తో మూడో టీ20లో సూపర్ ఓవర్కు దారి తీసిందని చెప్పాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. కోహ్లీ, రోహిత్ శర్మలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ప్రపంచకప్ జట్టులో అతని అవసరం టీమిండియాకు ఉందని చెప్పాడు. 'విరాట్ కోహ్లీ స్పైడర్ మ్యాన్లా ఎగిరి సిక్సర్ను ఆపడంతోనే అఫ్గానిస్థాన్తో మూడో టీ20 సూపర్ ఓవర్కు దారి తీసింది. వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో విరాట్ కోహ్లీ భారత జట్టులో ఉండటం చాలా కీలకం. వెస్టిండీస్ పిచ్లు చెపాక్లానే నెమ్మదిగా ఉంటాయి.

స్లో, టర్నర్ పిచ్లతో తక్కువ స్కోర్లు నమోదవుతాయి. కాబట్టి నిలకడగా బ్యాటింగ్ చేసే కోహ్లీ ఉండటం భారతకు అవసరం. వెస్టిండీస్ పిచ్లు భిన్నంగా ఉంటాయి.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. టీ20ల్లో చివరి నాలుగు ఓవర్లలో రోహిత్ శర్మకు బౌలింగ్ చేయడం కష్టమని అశ్విన్ తెలిపాడు. అతనో అసాధారణ బ్యాటరని కొనియాడాడు. అఫ్గానిస్థాన్తో రోహిత్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడని ప్రశంసించాడు. 'భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్ మ్యాచ్లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చర్చించ తగిన అంశం. 30 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును రోహిత్ ఆదుకున్న తీరు అద్భుతం. పరిస్థితులకు తగ్గట్లు ఆడి జట్టుకు భారీ స్కోర్ అందించాడు.

ఇంతకు ముందు కూడా రోహిత్ గురించి ఈ మాట చెప్పాను. చివరి 4 ఓవర్లలో రోహిత్ శర్మ బౌలింగ్ చేయడం చాలా కష్టం. లెంగ్త్ బాల్స్ వేస్తే పుల్ షాట్ ఆడుతాడు. శరీరంపై వేస్తే పికప్ పుల్ షాట్ ఆడుతాడు. షార్ట్ బాల్స్, లిటిల్ ఫుల్లర్, వైడర్ వేస్తే కవర్స్ వైపు ఆడుతాడు. యార్కర్ మిస్ అయితే సిక్సర్ బాదుతాడు. ఈ మూడు మ్యాచ్లో సూపర్ ఓవర్ విషయం పక్కనపెడితే.. న్యూజిలాండ్ బౌలర్ టీమ్ సౌథీ బౌలింగ్లో అతను సిక్సర్ కొట్టి అసాధారణ విజయాన్ని అందించాడు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# అలా భయపడితే రాణించలేం



టీ20 క్రికెట్ ఆడుతున్నప్పుడు ఔటవుతామేమోనని అస్సలు భయపడవద్దని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అలా భయపడితే రాణించలేమని, జట్టు ఇచ్చిన బాధ్యతను పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని సూచించాడు. అఫ్గానిస్థాన్తో బుధవారం జరిగిన మూడో టీ20లో టీమిండియా డబుల్ సూపర్ ఓవర్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్ కాస్టర్ జియోసినిమాతో మాట్లాడిన రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్లో గోల్డెన్ డకౌట్గా వెనుదిరిగిన విరాట్ కోహ్లీ, సంజూ శాంసన్లకు మద్దతుగా నిలిచాడు. దూకుడుగా ఆడే ప్రయత్నంలోనే ఈ ఇద్దరూ ఔటయ్యారని చెప్పాడు. 'ఇప్పటి వరకు మేం ఆడిన అన్ని సిరీస్లోనూ బాధ్యతలను స్పష్టంగా పంచుకున్నాం. మా ఆటగాళ్లకు వారి పాత్రపై క్లారిటీ ఇచ్చాం. జట్టుకు తమ అవసరం ఏంటో కుర్రాళ్లకు తెలుసు. చివరి మ్యాచ్లో విరాట్ కోహ్లీ గోల్డెన్ డక్గా పెవిలియన్ చేరాడు. రన్స్ చేయాలనే కసితో బరిలోకి దిగిన అతను దురదృష్టవశాత్తు తొలి బంతికే ఔటయ్యాడు. సహజంగా విరాట్ కోహ్లీకి డకౌట్ అనే పదమే నచ్చదు. అలా ఔటైనప్పటికీ అతని ఆలోచన మాత్రం సరైన దిశలోనే ఉంది. వికెట్ కీపర్ సంజూ శాంసన్ కూడా ఇలానే దూకుడుగా ఆడే ప్రయత్నంలోనే వికెట్ కోల్పోయాడు. టీ20ల్లో ఔటవుతామేమోనని అస్సలు భయపడవద్దు. టీమ్ ఇచ్చి న బాధ్యతను పూర్తి చేసేకుందుకు ప్రయత్నించాలి.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. వన్డే ప్రపంచకప్ పరాజయం స్పందిస్తూ.. రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'వన్డే ప్రపంచకప్ ఫైనల్ పరాజయం గురించి ఆలోచించడం సరికాదు. నా వరకైతే 50 ఓవర్ల ప్రపంచకప్ గెలవడం ఎప్పటికీ ప్రత్యేకమే. అలాగని టీ20 ప్రపంచకప్, టెస్ట్ ఛాంపియన్షిప్ కీలకమైన ఈవెంట్స్ కాదని చెప్పడం నా ఉద్దేశం కాదు. వన్డే ప్రపంచకప్ చూస్తూ పెరిగిన నాకు అది గెలవడం ప్రత్యేకంగా భావించేవాడిని. భారత్ వేదికగా జరిగిన ప్రపంచకప్లో అత్యుత్తమ ప్రదర్శనతో ఫైనల్ చేరాం. కానీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాం. మా మీద అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. వారి బాధను మేం అర్థం చేసుకోగలం. ప్రస్తుతం మన ముందు టీ20 ప్రపంచకప్ గెలిచే అవకాశం ఉంది. తప్పకుండా గెలుస్తామనే నమ్మకంతో బరిలోకి దిగుతాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.


### ఆస్ట్రేలియా ఓపెన్ 2024లో సంచలనం..

# టాప్ సీడ్ ఆటగాళ్ల పరాజయం!



టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్లో సంచలనాల పర్వం కొనసాగుతోంది. మహిళల సింగిల్స్ విభాగంలో టాప్ సీడ్ల ఆటగాళ్లు రెండో రౌండ్లోనే నిష్క్రమించారు. గతేడాది రన్నరప్, ప్రపంచ మూడో ర్యాంకర్ రిబాకినా(కజకిస్తాన్), ఐదో ర్యాంకర్ జెస్సికా పెగులా(అమెరికా) పేలవ ప్రదర్శనతో ఇంటిదారి పట్టారు. దాంతో టాప్-10 ప్లేయర్స్లో టాప్ సీడ్ స్వియాటెక్(పోలాండ్), రెండో సీడ్ సబెలెంకా(బెలారస్), నాలుగో సీడ్ కోకో గాఫ్(అమెరికా), పదో సీడ్ ఒస్టాపెంకో(లాత్వియా) మాత్రమే మిగిలారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్లో రష్యాకు చెందిన 25 ఏళ్ల అనా బ్లింకోవా 6-4, 4-6, 7-6(22/20)తో రిబాకినాపై గెలుపొందగా.. క్లారా బురెల్(ఫ్రాన్స్) 6-4, 6-2తో పెగూలాను ఓడించింది. 2 గంటల 46 నిమిషాల పాటు జరిగిన బ్లింకోవా-రిబాకినా మ్యాచ్ చరిత్రకెక్కింది. నిర్ణాయక మూడో సెట్లో జరిగిన టై బ్రేక్ గ్రాండ్స్లామ్ టోర్నీల చరిత్రలోనే సుదీర్ఘంగా సాగిన టై బ్రేక్గా నిలిచింది. 31 నిమిషాల పాటు సాగిన 42 పాయింట్ల టై బ్రేక్లో చివరకు బ్లింకోవా 22-20తో విజయాన్ని ఖరారు చేసుకుంది. మరో మ్యాచ్లో వరల్డ్ నెంబర్ వన్ ఇగా స్వియాటెక్(పోలాండ్) 6-4, 3-6, 6-4తో డానియెలా కొలిన్స్(అమెరికా)పై విజయం సాధించింది. 3 గంటల 14 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్లో పోరాడి గెలిచింది.

ఇతర మ్యాచ్లో 14వ సీడ్ కసత్ కినా 6-4, 3-6, 3-6తో స్లోన్ స్టీఫెన్స్ చేతిలో, ఎమ్మా రాడుకానూ(బ్రిటన్) 4-6, 6-4, 4-6తో యాఫాన్ వాంగ్ చేతిలో ఓడింది. 11వ సీడ్ ఒస్టాపెంకో 6-0, 3-6, 6-4తో ఐలా తొమ్లజనోవిచ్(ఆస్ట్రేలియా)పై, 12వ సీడ్ కిన్ వెన్ జెంగ్(చైనా) 6-3, 6-3తో కేటీ బుల్టర్(బ్రిటన్పై), 19వ సీడ్ స్వితోలినా(ఉక్రెయిన్) 6-1, 6-3తో తొమోవా(బల్గేరియా)పై విజయం సాధించారు. పురుషుల సింగిల్స్లో భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ పోరాటం రెండో రౌండ్లోనే ముగిసింది. గురువారం జరిగిన రెండో రౌండ్లో నగాల్ 6-2, 3-6, 5-7, 4-6తో జున్ చెంగ్ షాంగ్(చైనా) చేతిలో ఓడిపోయాడు. 22 అనవసర తప్పిదాలతో నగాల్ మూల్యం చెల్లించుకున్నాడు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో రోహన్ బోపన్న(భారత్)-ఎబ్డెన్(ఆస్ట్రేలియా) 7-6(7/5), 4-6, 7-6(10/2)తో డక్ వర్త్-పాల్మన్స్(ఆస్ట్రేలియా) జంటపై విజయం సాధించింది. అనిరుధ్-విజయ్ ప్రశాంత్(భారత్) ద్వయం 3-6, 4-6తో మరోజసన్-పుచోవిక్స్(హంగేరి) జోడీ చేతిలో ఓటమిపాలైంది.




## తొలి టెస్టుకు చీఫ్ గెస్ట్‌గా సీఎం రేవంత్ రెడ్డి

అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. అసలు సిసలు టెస్ట్ సమరానికి సిద్ధమవుతోంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్లో భాగంగా సొంత గడ్డపై ఇంగ్లండ్తో ఐదు టెస్ట్ల సిరీస్ ఆడనుంది. జనవరి 25న హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగే తొలి టెస్ట్తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్సీఏ) అన్ని ఏర్పాట్లు చేసింది. కొత్తగా హెచ్సీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్ మోహన్ రావు తన మార్క్ను చూపిస్తున్నారు. ముందుగా స్టేడియం రినోవేషన్పై ఆయన దష్టి సారించారు. గత హెచ్సీఏ ప్యానెల్ అంతర్గత కుమ్ములాటతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్పై తీవ్ర విమర్శలు వచ్చాయి. కాకి రెట్టలు, విరిగిపోయిన కుర్చీలు సోషల్ మీడియాలో వైరల్గా మారి.. అంతర్జాతీయంగా ఉప్పల్ క్రికెట్ స్టేడియం పరువు పోయింది. ఈ క్రమంలోనే నూతన అధ్యక్షుడు స్టేడియం రిన్నోవేషన్ పనులను దగ్గరుండి చేయించారు. కొత్త సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పై కప్పులను నిర్మించారు. స్టేడియాన్ని కలర్ఫుల్గా మార్చారు. ప్లేయర్స్ డ్రెస్సింగ్ రూమ్స్, టాయిలెట్స్ను కూడా రిన్నోవేషన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా ఓ యూట్యూబ్ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తొలి టెస్ట్ కోసం చేస్తున్న ఏర్పాట్లను వెల్లడించారు. అంతర్జాతీయ మ్యాచ్ చూడాలనే సామన్యుడి కోరిక నెరవేర్చేందుకు టికెట్ ధరలు తగ్గించామని చెప్పారు. అంతేకాకుండా హైదరాబాద్లోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు 5000 కాంప్లిమెంటరీ పాస్లు అందజేయనున్నామని, వారికి భోజన వసతి కూడా కల్పిస్తామని చెప్పారు.

రిపబ్లిక్ డే సందర్భంగా సైనికులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్యానెల్ మాదిరిగా గాకుండా.. ప్రస్తుత ప్యానెల్ సమష్టి నిర్ణయాలు తీసుకుంటూ టీమ్ వర్క్ చేస్తుందని స్పష్టం చేశారు. ఈ మ్యాచ్కు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఆహ్వానించనున్నట్లు తెలిపారు. దావోస్ పర్యటన నుంచి రాగానే తమ ప్యానెల్ సీఎంను కలిసి మ్యాచ్కు హాజరవ్వాలని కోరుతామని చెప్పారు. జనవరి 23న హైదరాబాద్లోని పార్క్ హయత్లో బీసీసీఐ అవార్డ్స్ కార్యక్రమం జరుగుతుందని జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్, గవాస్కర్, కపిల్ దేవ్, ధోనీ తదితరులు హాజరవుతారని, వారంతా తొలి టెస్ట్కు కూడా రావచ్చని చెప్పారు. హెచ్సీఏ తరఫున క్రికెట్ దిగ్గజాలను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ క్యూరేటర్ కూడా మంచి పిచ్ను సిద్ధం చేస్తున్నారని, ఇరు జట్ల మధ్య మంచి మ్యాచ్ జరుగుతుందన్నారు. 5 రోజుల పాటు మ్యాచ్ జరిగే అవకాశం ఉందని చెప్పారు.

# కోహ్లీ ఫీల్డింగ్‌లో సగం చేసినా... టీమిండియాకు తిరుగుండదు!




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీ అసాధారణ ఫీల్డింగ్లో కుర్రాళ్లు సగం చేసినా.. టీమిండియాకు తిరుగుండదని చెప్పాడు. అఫ్గానిస్థాన్తో బుధవారం జరిగిన మూడో టీ20లో బ్యాటింగ్లో విఫలమైన కోహ్లీ.. ఫీల్డింగ్లో సత్తా చాటాడు. మైదానంలో చిరుతలా కదిలిన కోహ్లీ.. సూపర్ మ్యాన్ స్టంట్తో సిక్సర్ను సింగిల్గా మార్చాడు. బౌండరీ లైన వద్ద సెన్సేషనల్ రన్నింగ్ క్యాచ్ అందుకున్నాడు. మెరుపు ఫీల్డింగ్తో 20 పరుగుల వరకు సేవ్ చేశాడు. విరాట్ కోహ్లీ ఫీల్డింగ్కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్గా మారాయి. అసాధారణ ఫీల్డింగ్తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. డబుల్ సూపర్ ఓవర్కు దారి తీసిన ఈ మ్యాచ్లో టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. ఈ విజయానంతరం టీమిండియా డ్రెస్సింగ్ రూమ్లో విరాట్ కోహ్లీని బెస్ట్ ఫీల్డర్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫీల్డింగ్ కోచ్ దిలీప్.. కుర్రాళ్లంతా విరాట్ కోహ్లీని అనుసరించాలని సూచించాడు. 'వన్డే ప్రపంచకప్లో విరాట్ కోహ్లీ రెండు సార్లు బెస్ట్ ఫీల్డర్ అవార్డు అందుకున్నాడు.

వెస్టిండీస్ పర్యటనలో నాతో కోహ్లీ అన్న మాటలు ఇంకా గుర్తున్నాయి. తనకు స్లిప్లో ఫీల్డింగ్ చేయాలని లేదని, షార్ట్, ఫైన్ లెగ్లో ఫీల్డింగ్ చేస్తానని చెప్పాడు. ప్రపంచకప్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలని, తద్వారా యువకులకు సవాల్ విసరాలని భావించాడు. అనుకున్నట్లుగానే సత్తా చాటాడు. తన దూకుడును జట్టుకు కూడా అందించాడు. తన పనిని తాను చేసుకోవడమే కాకుండా ఇతరులు స్ఫూర్తి పొందేలా ఆడాడు. అతనితో కలిసి ఆడటం కుర్రాళ్లకు దక్కిన గొప్ప అవకాశం. జట్టులోని కుర్రాళ్లంతా అతన్ని అనుసరించే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నా. కోహ్లీ ప్రదర్శనలో సగం చేసినా టీమిండియాకు తిరుగుండదు.'అని దిలీప్ చెప్పుకొచ్చాడు.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోర్ చేసింది. రోహిత్ శర్మ(69 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సర్లతో 121 నాటౌట్) రికార్డ్ సెంచరీతో చెలరేగాడు.

# పాకిస్థాన్ ఘోర పరాజయం



న్యూజిలాండ్ పర్యటనలో పాకిస్థాన్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్లోనూ పాకిస్థాన్ ఓటమిపాలైంది. శుక్రవారం క్రిస్ట్చర్చ్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులు చేసింది. మహమ్మద్ రిజ్వాన్(63 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్తో 90 నాటౌట్) ఒక్కడే అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. మహమ్మద్ నవాజ్(9 బంతుల్లో 3 సిక్స్తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించాడు.

బాబర్ ఆజామ్(19), ఫకార్ జమాన్(9), ఇఫ్తికర్ అహ్మద్(10) దారుణంగా విఫలమయ్యాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గూసన్ రెండేసి వికెట్లు తీయగా.. ఆడమ్ మిల్నే ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన న్యూజిలాండ్ 18.1 ఓవర్లలో 3 వికెట్లకు 159 పరుగులు చేసింది. డారిల్ మిచెల్(44 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్తో 72 నాటౌట్), గ్లేన్ ఫిలిప్స్(52 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్తో 70 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ షా అఫ్రిది(3/34) ఒక్కడే మూడు వికెట్లు తీయగా మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. ఐదు మ్యాచ్ల సిరీస్ను 0-4తో కోల్పోయిన పాకిస్థాన్ క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది.

# 50 ఏళ్ళు సినీ ప్రయాణం పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను



నటుడిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 50 ఏళ్ళు సినీ ప్రయాణం పూర్తి చేసుకోవడం అదృాఎష్టంగా భావిస్తున్నాను. ఇదంతా ప్రేక్షకులు ప్రేమాభిమానాలు వలనే సాధ్యమౌతోంది. నా జీవితాంతకాలం సినీ పరిశ్రమకు సేవ చేస్తాను అన్నారు ప్రముఖ నటుడు డా. నరేష్ వికె. నటుడిగా డా. నరేష్ వికె సినీ ప్రయాణం మొదలై విజయవంతంగా 50 ఏళ్ళు పూర్తవుతోంది. ఈ నేపథ్యంలో ఆయన విలేకర్లతో ముచ్చటించారు. ఊహ తెలిసినప్పటి నుంచి నాకు తెలిసిందల్లా కృష్ణగారు, అమ్మ విజయనిర్మల గారి మేకప్ రూమ్, పొద్దున్నే మద్రాస్‌లో వచ్చి కలిసే ప్రజలు, స్టూడియో వాతావణం.. ఇలా వీటి చుట్టూనే పెరిగాను. ఇదే నా జీవిత కావాలని కోరుకున్నాను. 9 యేటా 'పండంటి కావురం' లాంటి అద్భుతమైన చిత్రంతో ఆరంగేట్రం చేశాను. అయితే బాల నటులుగా వచ్చిన వాళ్ళు హీరోలుగా సక్సెస్ కారని చెబుతుంటారు. ఈ భయం వుండేది. అయితే దాని గురించి పెద్దగా అలోచించలేదు. ఒక్క సినిమా హీరోగా నటిస్తే చాలని అనుకున్నాను. అనుకోకుండా..అమ్మగారి ప్రేమ సంకెళ్ళు, జంధ్యాలగారి నాలుగు స్తంభాలాట.. ఇలా రెండు సినిమాలు వచ్చాయి. నాలుగు స్తంభాలాటతో నాకు అద్భుతమైన కెరీర్ స్టార్ట్ అయ్యింది. నా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో జంధ్యాలగారు, అమ్మ(విజయనిర్మల), విశ్వనాథ్‌గారు, బావుగారు, రమణగారు, ఈవీవీ సత్యనారాయణగారు, వంశీగారు, రేలంగి నరసింహరావు గారు,.. ఇలాంటి మహనీయులతో కలసి పని చేసే అదృాష్టం దొరికింది. వీరందరూ నా విజయానికి వునాది వేశారు. ఈ సందర్భంగా అందరికీ కృాతజ్ఞతలు తెలువుతున్నాను. ఒక మంచి యాక్టర్ కావాలని పరిశ్రమలోకి వచ్చాను. ప్రతి సినిమాలో ఎదో ఒక కొత్తదనం ప్రయత్నించాను. ఎన్నో విజయవంతమైన చిత్రాలు చేశాను. అయితే రాజీపడి సినిమాలు చేయడం నాకు ఇష్టం లేదు. అద్భుతమైన విజయాలు వచ్చినప్పటికీ నేను అనుకున్న సినిమాలు చేయలేకపోతున్నాననే ఒక చిన్న నిరాశతోనే తొలి ఇన్నింగ్స్ ఎండ్ అయ్యింది. నేను రీల్, రియల్ లైఫ్ లో కొంచెం అడ్వెంచరస్ పర్సన్ ని. రిస్కులు తీసుకుంటాను, నా మనసుకి నచ్చింది చేస్తాను. కొంత కాలం రాజకీయాల్లో పని చేశాను. తరువాత సోషల్ సర్విస్‌లోకి వచ్చాను. ఈ క్రమంలో దాదావు పదేళ్ళు పాటు పరిశ్రమకి దూరమయ్యాను. సెకండ్ ఇన్నింగ్స్ పలు వైవిధ్యమైన పాత్రలు వచ్చినవుడు నటుడు ఎస్వీ రంగారావు గారిని స్ఫూర్తిగా తీసుకుని చేశాను. పరిశ్రమలో ఓర్పు, క్రమ శిక్షణ చాలా అవసరం.

# విడుదలకు సిద్ధంగా ఉన్న బాబు

అర్జున్ కళ్యాణ్ హీరోగా, కుషిత కల్లావు హీరోయిన్గా రాబోతోన్న చిత్రం బాబు. ట్యాగ్ లైన్ నెంబర్ వన్ బుల్ షిట్ గై. డీడీ క్రియేషన్స్ బ్యానర్ మీద దండు దిలీప్ కుమార్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎంఎల్ఆర్ ఈ సినిమాకు దర్శకుడు. విలాసం కన్నా అవసరం గొప్పది అనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కించారు. ఫ్యామిలీ ఎమోషనల్ ఎంటర్టైనర్గా ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉండబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. త్వరలోనే విడుదలకు సిద్ధం కానుంది. ఇప్పటికే వదిలిన ప్రమోషనల్ కంటెంట్ అందరినీ ఆకట్టుకుంది. ఇక ముందు మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచనున్నారు మేకర్లు.





# మట్కా ఇంటెన్స్ ఓపెనింగ్ బ్రాకెట్ విడుదల

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, పలాస 1978, శ్రీదేవి సోడా సెంటర్ ఫేమ్ కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న మట్కా చిత్రంతో పాన్-ఇండియన్ అరంగేట్రం చేస్తున్నారు. వైర ఎంటర్టైన్మెంట్స్ నిర్మాత డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఎస్ఆర్టి ఎంటర్టైన్మెంట్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లో వేసిన ఓ భారీ సెట్ లో షూటింగ్ జరువుకుంటోంది. మట్కా హై బడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో బిగ్ కాన్వాస్పై రూపొందుతోంది. వరుణ్ తేజ్కి వుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మట్కా ప్రిమైజ్ ని చూపించడానికి ఓపెనింగ్ బ్రాకెట్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. కథానాయకుడు గ్రామోఫోన్లో మ్యూజిక్ ని ప్లే చేయడంతో ఇది ఓపెన్ అవుతుంది. ఇది రెండు వేర్వేరు టైమ్లైన్లలో పాత్రలని ప్రజెంట్ చేస్తోంది. నవీన్ చంద్ర గ్యాంగ్స్టర్గా కనిపించగా, పి రవిశంకర్ పోలీస్ ఆఫీసర్గా కనిపించాడు. కథానాయకుడు చైల్డ్ వుడ్ పోర్షన్ లో కబడ్డీ ఆడుతూకనిపించారు. అతను గ్యాంబ్లింగ్ మాఫియాకు అధిపతిగా ఎదుగుతాడు. సిగార్ తాగుతూ ఎవరికో ఫోన్లో ప్రామిస్ అనడం ఆసక్తికరంగా వుంది. క్లిప్లో వరుణ్ తేజ్ని పూర్తిగా చూపించనప్పటికీ, చాలా పవర్ఫుల్ క్యారెక్టర్ను పోషించడానికి అతను పూర్తిగా మేకోవర్ చేసుకున్నట్లు అర్థమైంది. అతని డ్రెస్సింగ్ 80ల నాటి ఫ్యాషన్ స్టయిల్ ని పోలి వుంది. వరుణ్ తన హావభావాలు, పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్తో ఇంటెన్స్ ని తీసుకొచ్చారు. ప్రామిస్ అనే డైలాగ్ బలమైన ప్రభావాన్ని చూవుతుంది. 1958, 1982 మధ్య జరిగే కథ కాబట్టి, 50ల నుండి 80ల వరకు ఉన్న వాతావరణాన్ని రీక్రియేట్ చేయడంలో దర్శకుడు కరుణ కుమార్ విజయం సాధించారు. సినిమాటోగ్రాఫర్ ఎ కిషోర్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్ ఆశిష్ తేజ వులాల సమిష్టి కృాఎషి వింటేజ్ వైబ్ని తీసుకొచ్చింది.



# 105 మినిట్స్ గ్రాండ్ ట్రైలర్ లాంచ్

హన్సిక హీరోయిన్ గా రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రన్ష్ సెల్యులాయిడ్స్ మరియు మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగా బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా 105 మినిట్స్. గతంలో విడుదలైన మోషన్, పోస్టర్ థీమ్ సాంగ్ కి మంచి స్పందన లభించగా ఇప్పుడు విడుదలైన ట్రైలర్ సినిమా పైన అంచనాలను పెంచేస్తోంది. వినూత్న రీతిలో హన్సిక సినిమాలో చేసిన అదే క్యారెక్టర్ గెటప్ లో స్టేజ్ పైకి వచ్చి ట్రైలర్ ని రిలీజ్ చేయడం చాలా కొత్తగా అనిపించింది. ఒకే క్యారెక్టర్ని ఒకే షాట్లో చిత్రీకరించబడిన మొట్టమొదటి ఎక్స్‌పీరిమెంటల్ చిత్రంగా 105 మినిట్స్ సినిమా నిర్మించారు. ఇవాళ పనోరమ స్టూడియో ద్వారా ట్రైలర్ రిలీజ్ చేయగా జనవరి 26న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు రాజు దుస్సా మాట్లాడుతూ : మొట్టమొదటిసారిగా దర్శకత్వం వహిస్తున్న నన్ను నమ్మి కంటెంట్‌ని నమ్మి ఈ సినిమాని నిర్మించడానికి ముందుకు వచ్చిన నిర్మాత బొమ్మక్ శివ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలువు కుంటున్నాను అన్నారు. ఈ కథను హన్సికగారి దగ్గర తీసుకెళ్లినప్పుడు ఒప్పుకుంటారా లేదా అనే ఒక కన్ఫ్యూజన్ ఉంది. కానీ కథ వినగానే సింగిల్ సెట్టింగ్‌లో నేను సినిమా చేస్తున్నానని ఒప్పుకున్నారు. నన్ను నమ్మి ఈ కథను నమ్మి ఈ సినిమా చేసిన హన్సిక గారికి కృతజ్ఞతలు. అలాగే మాంక్ ఫిలిమ్స్ సుమన్ గారు కలవడం సినిమా ఇంకా ముందుకు పరిగెడుతోంది. జనవరి 26న ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నాం. ప్రేక్షకుల సినిమాను చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు.



# పొట్టేల్ నుంచి నగిరో పాట

తొలి ఇండిపెండెంట్ చిత్రం 'బంధం రేగడ్' తో విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడు సాహిత్ మోత్ఖురి రెండో చిత్రం 'సవారీ' తో బాక్సాఫీస్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు తన మూడవ చిత్రం 'పొట్టేల్‌తో రాబోతున్నారు. నిసా ఎంటర్ టైన్మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మించిన ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన్ ఫస్ట్ ఇంపాక్ట్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ నగిరో పాటని విడుదల చేశారు. శేఖర్ చంద్ర ఈ పాటని బ్యూటీఫుల్ హార్ట్ టచ్చింగ్ మెలోడిగా కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి, లాలస. ఆర్ తమ వోకల్స్ తో మెస్మరైజ్ చేశారు. కాసర్ల శ్యామ్ అందించిన లిరిక్స్ మనసుని హత్తుకున్నాయి. పాటలో విజువల్స్ చాలా ప్లజంట్‌గా వున్నాయి. లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చూడముచ్చటగా వుంది. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అంది స్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్.



# మోస్ట్ వాంటెడ్ వరాలు

నాలుగు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద గౌరవ ప్రదమైన వసూళ్లు దక్కించుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఇక సంక్రాంతి సినిమాల హీరోయిన్స్ విషయం అందరి దృాఎష్టిని ఆకర్షిస్తోంది. సంక్రాంతి సందర్భంగా వచ్చిన నాలుగు సినిమాలు కూడా మంచి వసూళ్లు సాధిస్తూ ఉన్నాయి. నాలుగు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద గౌరవ ప్రదమైన వసూళ్లు దక్కించుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఇక సంక్రాంతి సినిమాల హీరోయిన్స్ విషయం అందరి దృాఎష్టిని ఆకర్షిస్తోంది. గుంటూరు కారం సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటించింది. ఆమె పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత దక్కలేదు. కేవలం గ్లామర్ డాల్గా మాత్రమే ఆమె కనిపించింది. హనుమాన్ లో కూడా హీరోయిన్ పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదు. ఇక సైంధవ్ లో హీరోయిన్ ఉన్నట్లా.. లేనట్లా అన్నట్లుగానే ఉంది. ఇక నా సామి రంగ సినిమాలో హీరోయిన్ గా నటించిన ఆషికా రంగనాథ్ మాత్రం ఈ సంక్రాంతి ముద్దుగుమ్మల పోటీలో విజయం సాధించినట్లు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందంతో పాటు అభినయం తో ఆషికా మెప్పించింది. అందమైన రూపంతో పాటు, పవర్ ఫుల్ యాక్టింగ్ తో మెప్పించింది. వరాలు అలియాస్ వరలక్ష్మి పాత్ర తో మెప్పించిన ముద్దుగుమ్మ ఆషికా కి ఇప్పటికే పలు ఆఫర్లు వస్తున్నాయట. టాలీవుడ్ లో త్వరలో మోస్ట్ వాంటెడ్ గా ఈ అమ్మడు నిలిచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. పలువురు దర్శక నిర్మాతలు ఇప్పటికే ఆషికా డేట్ల కోసం సంప్రదింవులు జరువుతున్నారని సమాచారం అందుతోంది.

# గుంటూరు కారం
## ఘన విజయం చాలా సంతోషం

అతడు, 'ఖలేజా' వంటి కల్ట్ క్లాసిక్ సినిమాల తర్వాత సూపర్ స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వచ్చిన మూడో సినిమా 'గుంటూరు కారం'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృాష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించిన ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న 'గుంటూరు కారం' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుద లైంది. మొదటి వారంలోనే ఈ సినిమా రూ.212 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలనం సృాఎష్టించింది. ఈ నేపథ్యంలో తాజాగా నిర్మాత ఎస్. నాగవంశీ ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. నిర్మాత ఎస్. నాగవంశీ మాట్లాడుతూ.. మా గుంటూరు కారం సినిమా విడుదలై నిన్నటితో వారం రోజులు అయింది. కొందరి అంచనాలను తప్పని నిరూపిస్తూ ఈ సినిమా భారీ వసూళ్లను రాబట్టిందని తెలువుదామని ఈ ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. కొందరు మీడియా వారు ఎందుకో ఈ చిత్రాన్ని ఎక్కువగా ప్రేమించారు. డిస్ట్రిబ్యూటర్లకు, థియేటర్లకు ఫోన్ చేసి కూడా కలెక్షన్ల గురించి ఆరా తీశారు. ఈ సినిమా చాలా బాగా పర్ఫామ్ చేసింది. బయ్యర్లు అందరూ బ్రేక్ ఈవెన్ కి చేరువయ్యారు. సినిమాకి ఇంత మంచి ఆదరణ లభిస్తుండటంతోనే ఈ ప్రెస్ మీట్ నిర్వహించాను అన్నారు. ఈ సందర్భంగా నాగవంశీ మాట్లాడుతూ.....రివ్యూలు సినిమాపై ఎటువంటి ప్రభావం చూపలేదు. విడుదలైన రోజు ఉదయం కొందరు సోషల్ మీడియా ద్వారా ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేశారు. కానీ కుటుంబ ప్రేక్షకులు, సాధారణ ప్రేక్షకులు ఎప్పుడైతే సినిమాకి రావడం మొదలుపెట్టారో సాయంత్రానికి ఒక్కసారిగా టాక్ మారిపోయింది. ఇది నేను చెప్పడం కాదు.. ఇప్పటిదాకా సాధించిన వసూళ్లే చెబుతున్నాయి. కుటుంబ ప్రేక్షకులు సినిమాని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. తల్లీకొడుకుల సెంటిమెంట్ బాగా వర్కౌట్ అయింది. అందుకే ఈ స్థాయి వసూళ్లు వస్తున్నాయి. సినిమా పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. మా సినిమాని ఈ స్థాయి వసూళ్లతో ఆదరిస్తూ, బయ్యర్లను నిలబెట్టిన ప్రేక్షకులకు కృాతజ్ఞతలు.



# మొగల్తూరులో రెబల్ స్టార్ కృష్ణంరాజు జయంతి వేడుకలు

రెబల్ స్టార్, కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ కృష్ణంరాజుగారి జయంతి వేడుకలు ఈ నెల 20వ తేదీన మొగల్తూరులో నిర్వహించనున్నారు. కృష్ణంరాజుగారి సతీమణి శ్యామలాదేవి, కూతురు ప్రసీద, ప్రభాస్ ఈ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ అందే బాపన్న కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబోతున్నారు. ఈ వైద్య శిబిరం కృష్ణం రాజుగారు, డాక్టర్ వేణు కవర్తవు ట్రస్టీలుగా ఉన్న యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనుంది. ఈ వైద్య శిబిరంలో జుబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి నుంచి డాక్టర్ శేషబత్తారు, భీమవరంలోని వర్మ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నుంచి డా.వర్మ పాల్గొంటారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డయాబెటిస్‌తో బాధపడుతున్న స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, మెడిసిన్స్, చికిత్స అందిస్తారని శ్యామలాదేవి తెలిపారు. మొగల్తూరుతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరం సేవలను ఉపయోగించుకోవాలి ఆమె సూచించారు. ఈ సందర్భంగా శ్యామలాదేవి మాట్లాడుతూ – కృష్ణంరాజుగారి జయంతి వేడుకలను ఆయనకు ఎంతో ఇష్టమైన మొగల్తూరులో చేస్తున్నాం. ఈ సందర్భంగా శ్రీ అందే బాపన్న కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాం. ఈ శిబిరానికి విదేశాల నుంచి పలువురు వైద్యులు వస్తున్నారు. ఇక్కడి ప్రజలంతా ఈ వైద్య శిబిరం సేవలు వినియోగించుకోవాలి. పేదలకు వైద్య సేవలు అందాలని ఆయన ఎప్పుడూ కోరుకునేవారు అని చెప్పారు.



# 90'S నా కెరీర్‌లో మెమరబుల్‌గా నిలిచిపోతుంది



హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రలలో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరిస్ '90'- ఏ మిడిల్ క్లాస్ బయోపిక్. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింబించే ఈ వెబ్ సిరిస్‌ని ఎంఎన్ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజశేఖర్ మేడారం నిర్మింౖచు. నవీన్ మేడారం సమర్పించారు. ఈటీవీ విన్‌వేదికగా జనవరి 5 నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్ సిరిస్ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో యూనిట్ గ్రాండ్ సక్సెస్ మీట్ ని నిర్వహించింది. హీరో శివాజీ మాట్లాడుతూ.. 90' ఒక్క ఎపిసోడ్ విన్నా ఓకే చేసే కథ ఇది. అంత బావుంది. నేను చేసిన 'మిస్సమ్మ' అప్పటికి ఇండియన్ టాప్ 50సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇవాళ ఇండియన్ ఓటీటీలో టాప్5 లో ఉండటానికి అన్ని క్యాలిటీస్ వున్న వెబ్ సిరిస్ 90. మంచి యంగ్ టీంతో కలసి ఈ సిరిస్ చేశాం. ఈ ఒక్క సిరిస్‌తో ఐదు లక్షల సబ్ స్క్రైబర్స్ రావడం మాములు విషయం కాదు. ఆదిత్య అద్భుతంగా రాశాడు. ఈ సక్సెస్ క్రెడిట్ తనదే. 90 నా కెరీర్‌లో మెమరబుల్‌గా నిలిచిపోతుంది. ఇది ఫిలింలా కూడా విడుదల చేస్తారని అనుకుంటున్నాను. మంచి కంటెంట్ ని ప్రోత్సహించడానికి ఈ వేడుకకు విచ్చేసిన ఆర్పీ పట్నాయ్ గారికి ధన్యవాదాలు. అజీం వండర్ ఫుల్ కెమరామెన్. సురేష్‌గారు చాలా చక్కని మ్యూజిక్ ఇచ్చారు. సాంప్రదాయని ట్యూన్ సోషల్ మీడియాలో మారుమ్రోగుతోంది. టీం అందరూ అద్భుతంగా పని చేశారు. ప్రొడక్షన్ అంత చాలా చక్కగా జరిగింది. ప్రతి క్యారెక్టర్‌ని దర్శకుడు చాలా అద్భుతంగా తీర్చిదిద్దాడు. మౌళి, రోహన్, వాసంతిక అందరూ చక్కగా చేశారు. అన్ని పాత్రలకు మంచి పేరు వచ్చింది. వాసుకి గారు చాలా అద్భుతంగా నటించారు. ఈటీవీ విన్ కి కృాఎతజ్ఞతలు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు" తెలిపారు. ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ.. ఈ వెబ్ సిరిస్ లో జీవితం వుంది. మన జీవితాన్ని అద్దంలో చూపించిన సిరిస్ ఇది. వాసుకి గారు ఎంతో సహజంగా నటించారు. నా చిన్నప్పుడు మా అమ్మలా అనిపించారు. శివాజీ గారిని బిగ్ బాస్ లో చూసి అందరూ ప్రేమించారు. ఆయన గొప్ప వ్యక్తిత్వం వున్న వ్యక్తి. రోహన్ చాలా చక్కని టైమింగ్ తో నటించాడు. దర్శకుడు ఆదిత్య ఓ మాస్టర్ పీస్ ని అందించారు. సురేష్ బొబ్బిలి చాలా చక్కని సంగీతం అందించారు. తను ఇంకా పెద్ద సినిమాలు ప్రాజెక్ట్స్ చేయాలి. టీం అందరికీ అభినందనలు. సంక్రాంతికి థియేటర్స్ నే కాదు ఓటీటీలు కూడా హిట్స్ ఇస్తాయనడానికి '90' నిదర్శనం" అన్నారు

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.